


నేటి దినపత్రిక

19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 15 డిసెంబర్ 2025 పేజీలు 13


### డీ లిమిటేషన్ పేరుతో

## జిహెచ్ఎంసి డివిజన్‌లను ఇష్టమొచ్చినట్లు విభజించారు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, కాలనీలు, బస్తీ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డివిజన్ ఏర్పాటు, విభజన చేశారని ధ్వజమెత్తారు.
- హడ్రిబడ్రిగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు జిహెచ్ఎంసిలో విలీనం చేశారు
- అవసరమైతే న్యాయస్థానంను ఆశ్రయిస్తాం





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి బి ఆర్ ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన నాయకులు మాట్లాడుతూ నూతన డివిజన్ ల ఏర్పాటు, డివిజన్ ల విభజన అంతా గందరగోళం గా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ ల వారిగా సమావేశానికి హాజరైన వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ విభజనకు సంబ ంధించి ఏర్పడిన సమస్యలపై ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వినతిపత్రాలను అంద జేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే తల సాని శ్రీనివాస్ యా దవ్ మాట్లాడుతూ రా ష్ట్రంలో ని తుగ్లక్ ప్రభుత్వం మిగతా 2లో

## సైబరాబాద్‌లో వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్

### 426 మందిపై కేసులు నమోదు



మాదాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ డ్రైవ్‌లో మొత్తం 426 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 290 ద్విచక్ర వాహనదారులు, 18 ఆటోలు, 90 కార్లు, 09 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.లిబ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తేలి ం 354 మంది 35 mg/100 ml నుంచి 200 mg/100 ml మధ్య, 31 మంది 201 mg/100 ఎశ్రీ% నుంచి 300 mg/100 ml మధ్య, 22 మంది 301 mg/100 ml నుంచి 550 mg/100 ఎశ్రీ% మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపరచనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, లిభారతీయ న్యాయ సంహిత %-%2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు.లి ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (08.12.2025%-%13.12.2025)లో మొత్తం 385 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 16 మందికి జరిమానా, జైలు శిక్ష, 21 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 348 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## మారెమ్మ ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లో ఆదివారం శ్రీ శ్రీ సమయపురం మారెమ్మ ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఆలయ నిర్మాణం భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చేలా అన్ని సౌకర్యాలతో చేపట్టాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులు కొనసాగించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వెంకటేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆలయ ధర్మకర్త రామకృష్ణ, కాలనీవాసులు విట్టల్, మల్లా చారి, త్రివేణి, తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కె.వి.రాజు, శ్రీను, విజయ్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్, మహంకాళి, పరశురాం, ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
సోమవారం
15 డిసెంబర్ 2025

# మదీనాగూడ స్మశానవాటిక వద్ద తప్పుడు ఫిర్యాదులు

## గ్రామస్తులకు న్యాయం చేస్తాం : రవికుమార్ యాదవ్



హఫీజ్‌పేట్,మేజర్ న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్ మదీనాగూడలోని స్మశానవాటిక వద్ద గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక వాసులు నిర్మించిన షెట్టర్స్ ద్వారా వచ్చిన అద్దె ఆదాయాన్ని స్మశానవాటిక తో పాటు గ్రామ పరిధిలోని చిన్న దేవాలయాల నిర్వహణకు వినియోగిస్తున్నారు. అయితే స్వలాభం కోసం కొందరు కావాలని అక్రమ నిర్మాణాలంటూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఈ విషయమై బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్, సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ తదితరులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. మదీనాగూడ లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేవని తెలిపారు. వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితేందర్, సురేష్, శ్రీనివాస్ యాదవ్, రమేష్, శివ, శ్రీనివాస్ తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్చరల్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్‌లోని సెంట్రల్ పార్క్ ఫేస్-1 కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కల్చరల్ సెంటర్‌ను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న మానసిక ఒత్తిళ్లు, యాంత్రిక జీవనానికి పరిష్కారం ఇలాంటి కల్చరల్ సెంటర్స్ ద్వారా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. "ఇంత అద్భుతమైన కల్చరల్ సెంటర్ భవనం నిర్మించడం చాలా సంతోషకరం," అని అన్నారు. ఈ కల్చరల్ సెంటర్, ప్రాంతీయ కమ్యూనిటీకి సాంస్కృతిక, మానసిక వృద్ధికి దోహదం చేసే కేంద్రంగా మారుతుందని ఆశిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, సెంట్రల్ పార్క్ ఫేస్-1 వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, జనరల్ సెక్రటరీ వీ. ధనుంజయ్, వైస్ ప్రెసిడెంట్ హరికృష్ణ, ట్రెజరర్ సంతోష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మురళీధర్, డీఎల్ఎస్ ఎన్ ప్రసాద్ రావు, టీ. చంద్రశేఖర్, సతీష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, పవన్ స్థానిక వాసులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసిన జాతీయ ఆర్చరీ చాంపియన్ షిప్ 2025





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వేదికగా డిసెంబర్ 10 నుంచి 19 వరకు ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఆర్చరీ చాంపియన్‌షిప్%-%2025లో 32వ సీనియర్ ఇండియన్ రౌండ్, 21వ సీనియర్ కంపౌండ్, 45వ సీనియర్ రికర్వ్ (పురుషులు%-%మహిళలు) పోటీలు విజయవంతంగా ముగియగా, 50 మీటర్ల కంపౌండ్ విభాగంలో పురుషుల్లో మహారాష్ట్రకు చెందిన ఓజాస్ ప్రవీణ్ డియోటాలే స్వర్ణం, పంజాబ్‌కు చెందిన అభిజోత్ సింగ్ రజతం, ఢిల్లీకి చెందిన అభిషేక్ వర్మ కాంస్యం సాధించగా, మహిళల్లో మహారాష్ట్రకు చెందిన ఆదితి గోపిచంద్ స్వామి స్వర్ణం, మధుర ధామంగావంకర్ రజతం, పశ్చిమ బెంగాల్‌కు చెందిన మందిరా రాజ్‌బన్షి కాంస్యం కైవసం చేసుకోగా, పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, అనిల్ కామినేని సందర్శించగా, కార్యక్రమంలో తెలంగాణ ఆర్చరీ సంఘం అధ్యక్షులు టి.రాజు, ప్రధాన కార్యదర్శి అరవింద్, హైదరాబాద్ నగర అధ్యక్షులు అశ్విన్ రావు, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పుట్టా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన సర్పంచ్ జానయ్య

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి రామారావును నూతనంగా ఎన్నికైన తుంగతుర్తి గ్రామ సర్పంచ్ జానయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆదివారం సూర్యాపేట జిల్లా పర్యటనకు విచ్చేసిన కేటీఆర్ ను రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గూడపూరి జానయ్య మాట్లాడుతూ, బిఆర్ఎస్ తరఫున నన్ను ఎన్నుకున్న తుంగతుర్తి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకోసం నిరంతరం గ్రామ ప్రజల కోసం, వారి అవసరాలను తీరుస్తూ..ప్రజల పక్షాన నిలబడుతూ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తానని, ప్రజలకు సేవ చేస్తానని భవిష్యత్తులో , బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామ అవసరాల కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన తెలిపారు. ఎన్నో





ఒడిదుడుకులు ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా నిలబడి ఉన్నానని అందుకోసం గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి ఈ అవకాశం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్ నాయకులు కొండ సైదులు, దేవిడి ప్రభాకర్ రెడ్డి, గొట్టెముక్కుల సతీష్ రెడ్డి, గోపనబోయిన సతీష్ లు పాల్గొన్నారు.

# మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యం అయిన మతిస్థిమితంలేని వృద్దుడు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మతిస్థిమితం సరిగ్గాలేని ఓ 60 ఏళ్ళ వృద్దుడు అదృశ్యం అయిన సంఘటన చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్.ఐ. శృతి తెలిపిన వివరాల కథనం ప్రకారం....మంగళ్‌హాట్ లాలా భవన్‌లోని టక్కెర్‌వాడి ప్రాంతానికి చెందిన సుశీల్‌కుమార్(60) ఈనెల 1వ తేదిన ఇంట్లో ఏవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడని, ఇతను తరచుగా ఇంట్లోవారికి చెప్పకుండా వెళ్ళిపోయి,తిరిగి మూడు,నాలుగు రోజుల తర్వాత ఇంటికి వచ్చేవాడని ఎస్.ఐ. తెలిపారు. తప్పిపోయిన తమ్ముడు ఎల్.విమల్‌కుమార్ ఈనెల 6వ తేదిన పోలీస్ స్టేషన్‌కివచ్చి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్.ఐ. పేర్కొన్నారు. కేసును నమోదు చేసుకుని తమ పోలీసులు తప్పిపోయిన సుశీల్‌కుమార్ ఆచూకికోసం అన్ని వైపుల తమ పోలీసులు వెతుకుతున్నట్లు ఆమె తెలిపారు. తప్పిపోయిన సమయంలో సుశీల్‌కుమార్ బ్రౌన్ కలర్ షర్ట్,ప్యాంటును ధరించినట్లు,నల్లని వెంట్రుకలు,ఛామన ఛాయ ముఖం,ఏత్తు5.6,హిందీ భాషలో మాట్లాడుతాడని,ఇతని ఆచూకి తెలిసిన వారు మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని,లేదా ఫోన్ 8712550130 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఎస్.ఐ. శృతి తెలిపారు.

# రాజీవ్‌గాంధీ పార్క్‌ను మరింత అభివృద్ధి చేస్తాం

## కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎన్జీఓస్‌కాలనీలోని రాజీవ్‌గాంధీ పార్క్‌ను ఆదివారం రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వాకర్స్ పలుసమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. పార్క్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పార్క్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి తెలిపారు.

# డీ లిమిటేషన్ పేరుతో

## జిహెచ్‌ఎంసి డివిజన్‌లను ఇష్టమొచ్చినట్లు విభజించారు

**మొదటి పేజి తరువాయి :**హరిబరిగా ఓ ఆర్ ఆర్ లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీ లు, కార్పొరేషన్ లను జిహెచ్‌ఎంసి లో విలీనం చేసి 150 ఉన్న డివిజన్ లను 300 కు పెంచారని చెప్పారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా ఆఫీసులలో కూర్చొని గూగుల్ మ్యాప్ ల ఆధారంగా డివిజన్ లను ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు. రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, కాలనీలు, బస్తీ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డివిజన్ ఏర్పాటు, విభజన చేశారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ఉన్న డివిజన్ లలో ని కాలనీలు, బస్తీలను ముక్కలు ముక్కలు చేసి నూతన డివిజన్ లను ఏర్పాటు చేశారని అన్నారు. అభ్యంతరాలు తెలియజేయడానికి స్వల్ప సమయం ఇవ్వడం సరికాదని అన్నారు. కనీసం నెల రోజుల గడువు పెట్టి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల అభిప్రాయాలను తీసుకొని వారి సూచనల మేరకు డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నూతన డివిజన్ ల పేర్లను కూడా ఇష్టమొచ్చినట్లు కాకుండా స్థానిక ప్రజల విశ్వాసాన్ని పరిగణలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలకు అనుగుణంగా మార్పులు చేయాలని, లేని పక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం లో జిహెచ్‌ఎంసి లోని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ, వాటర్ లైన్ ల ఏర్పాటు, పార్క్ ల అభివృద్ధి, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల అవసరాలు, అభిప్రాయాలకు తగినట్లుగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మీ, కుర్మ హేమలత, టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ గౌడ్, ఆకుల రూప, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆకుల హరికృష్ణ, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, నాయకులు పాల్గొన్నారు.

### బండారి లే అవుట్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక





నిజాంపేట్ మేజర్ న్యూస్ : బండారి లే అవుట్ కాలనీ అసోసియేషన్ కు నూతన కమిటీని ఆదివారం నిజాంపేట్ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి, మేకల వెంకటేష్, కొలన్ జనార్దన్ రెడ్డి, కుమార్ యాదవ్, ఆవుల సురేష్ యాదవ్, కాలనీ ప్రజల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీకి అధ్యక్షుడిగా ఎడ్లపల్లి వాసు, 11 మంది అతని జనరల్ బాడీ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిజాంపేట్ గ్రామ పెద్దలు నూతన అసోసియేషన్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపి వారికి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. కాలనీ అభివృద్ధికి నిజాంపేట్ గ్రామ పెద్దలందరి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. మీరు ఎప్పుడు ఇలానే కలిసికట్టుగా ఒకరికొకరు తోడుగా ఎటువంటి భేదాలు లేకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బండారి లే అవుట్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీకి అధ్యక్షుడిగా ఎడ్లపల్లి వాసు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బండారి లే అవుట్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీకి అధ్య క్షుడిగా ఎడ్లపల్లి వాసు, 11 మంది అతని జనరల్ బాడీ కమిటీ సభ్యులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి, మేకల వెంకటేష్, కొలన్ జనార్దన్ రెడ్డి, కుమార్ యాదవ్, ఆవుల సురేష్ యాదవ్, కాలనీ ప్రజల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అసోసియేషన్ కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారామే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారామే ప్రధాన ధ్యేయమని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించి, మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

## కప్పు గెలిచిన ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు అభినందనలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : టీఎన్జీవోస్ ఎక్సైజ్ యూనియన్ తరపున ఎక్సైజ్ డిపార్ట్మెంట్, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. నగరంలో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ లో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ టీం, 8 వికెట్ల తేడాతో విజేతగా నిలిచారు. విజేతగా నిలిచిన ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ను టీఎన్జీవో ఎక్సైజ్ యూనియన్, ఇతర డిపార్ట్మెంట్లు అభినందించారు.

# దేశభక్తి, సంస్కృతి, నాణ్యమైన విద్యకు నిలయాలు

### సరస్వతీ విద్యా మందిరాలు మాజీ ఎంపి బి.బి.పాటిల్



చార్మినార్, మేజర్ న్యూస్: దేశభక్తి సంస్కృతి, నాణ్యమైన విద్యనందించడంలో సరస్వతీ విద్యా మందిరాలు ముందున్నాయని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఎంపి బి.బి.పాటిల్ అన్నారు. పాతబస్తీ కందికతోట్ శ్రీ సరస్వతీ విద్యా ముందిర్ పూర్వ విద్యార్థుల, హితశ్రమల మహా సమ్మేళనాన్ని ఆదివారం శ్రీ చిత్రగుప్త దేవాలయం అపపటులో గల పాఠశాలలో జరిగింది. విశిష్ఠ అతిథిగా హాజరైన పాటిల్ మాట్లాడుతూ 1982లో నానాజీ దేశముఖ్ ఆధ్వర్యంలో గోరకూడా తొలి పాఠశాల ప్రారంభమైయ్యిందన్నారు. గత 78 ఏళ్ళుగా సరస్వతీ విద్యా మందిరాలు సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యనిందిస్తున్నాయాన్నరు. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు తమ పాత్రను పోషించటం హర్షణీయమన్నారు. మంచి ఆలోచనలతో ముందుకు వెళుతున్న నిర్వాహకులకు మరింత సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో బాల్నా ఫార్మాసూటికల్ లిమిటెడ్ ఎండీ మీనోషి మహేశ్వరి, విద్యాభారతి క్షేత్ర సంఘటనా కార్యదర్భి లింగం సుధాకర్రెడ్డి, శ్రీసరస్వతీ విద్యా పీఠం తెలంగాణ ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్, తెలంగాణ పూర్వ విద్యార్థి పరిషత్ ప్రాంత కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్ తదితరులు హాజరై ప్రసంగించారు. అనంతరం పూర్వ ఆచార్యులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదు కొక్కొండ ఆశీష్ కోశాధికారి చెగూరి నరమేష్ పాఠశాల సమితి అధ్యక్షులు కటకం ప్రసన్నకుమార్. ప్రబంధకారిణి అధ్యక్షులు బివి నారాయణ భరష్ ప్రధానాచార్యులు ఎన్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# పారిశుద్ధ్య కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలి

### డిప్యూటీ మారుతి కమిషనర్ దివాకర్ బాబు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14 : కరోనా సమయంలో పరిశుద్ధ సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేక సేవలను అందించారని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించే దిశగా ఆలోచన చేయాలని సర్కిల్ 16 డిప్యూటీ కమిషనర్ దివాకర్ బాబు అన్నారు. ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్ ఆధ్వర్యంలో పరిశుద్ధ కార్మికులకు స్వచ్ పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్ ఫౌండర్, ప్రముఖ జ్యోతిష్య నిపుణుడు శివ నరసింహన్ అధ్యక్షతన రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దివాకర్ బాబు, లస్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్ , ప్రముఖ జ్యోతిష్య నిపుణుడు దైవజ్ఞ శర్మ గౌతమ్ ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ బాల్ రాజ్ గౌడ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పరిశుద్ధ కార్మికుల సేవలను గుర్తించి వారికి అవార్డులను అందజేస్తూ.. ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. శివ నరసింహన్ స్వామి మాట్లాడుతూ.. పరిశుద్ధ కార్మికులకు తమ డివోషనల్ గ్రూపు పక్షాన సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. సమాజం కోసం వారు చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. సభకు ముందు ప్రముఖ గురువులు మాధురి వేణుగోపాల్, శ్రీ వర్ష శిష్య బృందం ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు, ప్రముఖ గాయని సాయి పావని నిర్వహణలో ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. కార్యక్రమంలో ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు ఎం లక్ష్మి పాల్గొన్నారు.

# అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న పెద్ద అంబర్ పేట్ సర్కిల్

- కమిషనర్ , టి.పి.ఎస్..టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు ఎక్కడ ?
- ఏ.సి.బి. విజిలెన్స్, ఇంటలిజెన్స్ , అధికారులు నిఘా పెడితే అవినీతి , అక్రమాల బాగోతాలు బహిర్గతం అవుతాయి





సూర్య
07 Nov 2025 - Page 9
పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో ..అనుమతులు రాని చోట భవన నిర్మాణ అనుమతులు జారీ చేయబడును..
సూర్య
03 Nov 2025 - Page 7
ప్రభుత్వ జీ.ఓ.లకు, చట్టాలకు తూట్లు పొడుస్తూ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎల్.బి. నగర్ జోన్ పెద్ద అంబర్ పేట్ సర్కిల్ పరిధిలోని సర్వే నెంబర్ 102 లో ప్రభుత్వ, నియమ నిబంధనలకు, జీ.ఓ.లకు విరుద్ధంగా జి.పి.లే ఔట్ లో భవన నిర్మాణ అనుమతులు జారీ చేశారు, కమిషనర్ , టి.పి.ఎస్.. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు.. ప్రభుత్వ, నిబంధనలు బేఖాతరు చేసి, క్విడ్ ప్రో కో కు తెర లేపి భారీ స్థాయిలో అవినీతి అక్రమాలకు... పాల్పడుతున్నారు .. సర్వే నెంబర్ 102 లో ప్రభుత్వ జీ.ఓ,లకు విరుద్ధంగా జారీ చేసిన భవన నిర్మాణ అనుమతుల,పై అక్టోబర్ 17, 2025 న వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.

సూర్య దిన పత్రికలో అక్టోబర్ 30, నవంబర్ 3, 7 , తేదీన వార్త కథనాలు, ప్రచురించడం జరిగింది, అవినీతి, అక్రమాలపై నవంబర్ 6 వ తేదీన, రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులపై ఫిర్యాదు చేయడం జరిగింది, ఫిర్యాదు చేసిన , వార్త కథనాలను ప్రచురించిన అధికారులు.. ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదు అంటే అర్థం ఏమిటి అందుకున్న చీకటి ముడుపు,లే ప్రధాన కారణం...ప్రజలు కట్టిన పన్నులతో ప్రభుత్వ జీతం తీసుకుంటూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై ఏ.సి.బి. విజిలెన్స్.. విభాగం అధికారులు నిఘా పెడితే వీరు చేసిన ఎన్నో అక్రమాలు బట్ట, బయలు అవుతాయి ...టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల అవినీతి అక్రమాలపై సూర్య దిన పత్రిక ప్రతినిధి ఇంటలిజెన్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది... సంబంధిత అధికారుల దర్యాప్తు లో ఏవిధమైన వాస్తవాలు బయటకి వచ్చాయి.. ఇంటెలిజెన్స్ అధికారులు ప్రభుత్వానికి ఏ విధమైన రిపోర్ట్ ఇచ్చారు... అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కమిషనర్, టి.పి.ఎస్..టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులపై ఉన్నతాధికారులు స్పందించి.. తక్షణమే విజిలెన్స్ విచారణకు ఆదేశించి... అవినీతి, అక్రమాల్లో మునిగి తేలుతున్న సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు... ఉన్నతాధికారులు వార్త కథనాలకు, ఫిర్యాదులకు స్పందిస్తారా లేదా ఇది కూడా మరుగునా పడే అంశంగా మారుస్తారో మరో కథనంతో మీ ముందుకు...

# కూకట్‌పల్లి జెడ్‌పిహెచ్‌ఎస్.గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్

● ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగిన కార్యక్రమం ● ప్రేమ, అనురాగం, ఆప్యాయతతో కొనసాగిన కార్యక్రమం

● జన జాగృతం, ఒకరి సహకారం మరొకరి ప్రగతికి శ్రీకారం ● త్వరలోనే మరో కార్యక్రమం చేపడతామని ప్రకటించిన మక్కపాటి చంద్రశేఖర రావు





కూకట్ పల్లి, మేజర్ న్యూస్: 50 ఏళ్ల నాటి తీపి గుర్తులు, మధుర క్షణాలు, పలకరింపులతో జిల్లా పరిషత్ హై స్కూల్ కూకట్ పల్లీ లో చదివిన పూర్వ (1974 - 75 బ్యాచ్) పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఆద్యతం ఆసక్తికరంగా కొనసాగాయి. నిత్యం బిజీగా ఉండే వారు 50 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమావేశంలో పురుషులు, మహిళలు హాజరు కావడం ఆనాటి తీపి గుర్తులు గుర్తు చేసుకోవడం అందరినీ ఆకట్టుకుంది. కూకట్ పల్లి జిల్లా పరిషత్తు హైస్కూ లో విద్యను అభ్యసించిన వారి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆసక్తికరంగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నిర్మాత, రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ మక్కపాటి చంద్రశేఖర రావు మాట్లాడుతూ మన గత కాలం జ్ఞాపకాలు, తీపి గుర్తులు నెమరువేసుకుంటూ మనకు చదువు నేర్పిన బడికి మనం ఏమైనా చేయాలి అనే తలంపుతో కలుసుకోవడం జరిగింది. ముందు ముందు విద్యా. ఆరోగ్యం కొరకు మనసయశక్తుల సహకారం అందించాలని దానికొరకు కృషి చేయుటకు ఒక్క నిర్దిష్టమైన ప్రణాళిక సిద్ధం చేసుకుని భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సింగూరు పాండు, వై. భిక్షపతి, భూపతిరావు, గూడెపు కొండల్ రావు, చౌదరి జనార్ధన్, నిజాంపేట్ జనార్ధన్, తిలోత్తమ, రామరాజ్యం, వడ్డేపల్లి యామిని తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ నూతన అధ్యక్షుడిగా పబ్బా మల్లేష్ గుప్తా ఏకగ్రీవ ఎన్నిక

ఆర్యవైశ్యులు రాజకీయాల్లోకి రావాలి..ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధికి కృషి చేయాలి..పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ







. చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ క్రిస్టల్ గార్డెన్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (%×ఎఖీ%) గ్రేటర్ హైదరాబాద్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో %×ఎఖీ% గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా పబ్బా మల్లేష్ గుప్తా, జనరల్ సెక్రటరీగా కైలాస్ శ్రీనివాస్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంప సత్యనారాయణ, ట్రెజరర్‌గా రాచురి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల, డివిజన్, కల్చరల్ కమిటీలను కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ, మాజీ పర్యాటక శాఖ చైర్మన్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై నూతన కార్యవర్గానికి ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ మాట్లాడుతూ, IVF చేస్తున్న సేవలు మరవలేనివని ప్రశంసించారు. ప్రజాసేవలో IVF కీలక పాత్ర పోషిస్తుందని, ఆర్యవైశ్యులు అంతా ఐక్యంగా ముందుకు వచ్చి క్రియాశీలక రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, %×ఎఖీ% సమాజ సేవకే అంకితమైన సంస్థ అని కొనియాడారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేయడం, తలసేమియా బాధితులకు రక్తదాన శిబిరాల ద్వారా రక్తం అందించడం, ఉన్నత విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించడం వంటి సేవలను %×ఎఖీ% నిర్వహిస్తోందని వివరించారు. శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యుడు పబ్బా మల్లేష్ గుప్తా చేపట్టిన ప్రతి కార్యక్రమం వేలాది మంది స్వచ్ఛందంగా పాల్గొనడంతో విజయవంతమవుతుందని అభినందించారు. అలాగే, శేరిలింగంపల్లి నియోజకవర్గం క్రియాశీలక రాజకీయాల్లో పబ్బా మల్లేష్ గుప్తా ప్రవేశించాలని సూచించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్ ఎన్నికల్లో కనీసం రెండు డివిజన్లను ఆర్యవైశ్యులకు కేటాయించేలా కాంగ్రెస్ అధిష్టానం పై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.%×ఎఖీ% గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా ఎన్నికైన పబ్బా మల్లేష్ గుప్తా మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన %×ఎఖీ% మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారస్తులు గానే కాకుండా రాజకీయాల్లో కూడా రాణించాలని, యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇస్తూ రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు రెండు డివిజన్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గజ్జల యోగానంద్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, రఘునాథ్ రెడ్డి, గురు చరణ్ దుబే, IVF రాష్ట్ర, జిల్లా, డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నగర ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన రెండు రోజుల డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్–రోడ్డు సేఫ్టీకి మంచి సత్ఫలితాలు– డేవీస్ జోయల్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జంట నగరంలోని పలు ప్రాంతాల్లో తమ ట్రాఫిక్ పోలీసులు ఈనెల 12వ తేది,13వ తేదిల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌కు మంచి సత్ఫలితాలు ఇచ్చిందని,ఈ స్పెషల్ డ్రైవ్‌లో 350 టూ వీలర్స్ రైడర్స్,25 త్రీ వీలర్ ,85 ఫోర్ వీలర్‌లు పట్టుబడినట్లు,ఇందులో 460 మంది ఆల్కాహాల్‌ను సేవించి, డ్రైవింగ్ చేస్తున్నట్లు నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డేవీస్ జోయల్ జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్‌ను యధావిధిగా కొనసాగిస్తామని,రోడ్డు ప్రమాదాల నివారణకోసమే ఈ డ్రైవ్‌ను చేపట్టినట్లు,నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణ యే ప్రధాన ధ్యేయంగా డ్రైవ్‌ను చేపడుతున్నట్లు జాయింట్ కమీషనర్ తెలిపారు.



## 'గ్లోబల్ సూపర్ కిడ్' అవార్డు యశ్వంత్ సతీష్

'గ్లోబల్ పీస్ అవార్డు' అందుకున్న డా.జి.జయ!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్, యోగా ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో గ్లోబల్ సూపర్ కిడ్ అవార్డును మల్టీ టాలెంట్ ప్రదర్శిస్తున్న ఇంటూరు యశ్వంత్ సతీష్ (13)అందుకున్నాడు. ఇంటర్నేషనల్‌స్కూల్ (నెల్లూరు)లో 8వ తరగతి చదువుతున్నాడు. నిర్వాహకుడు మల్లెపూల వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ వేడుక త్యాగరాయగానసభలో జరిగింది.చెస్, క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడల్లో ప్రతిభ చూపుతున్నాడు యశ్వంత్.సమాజసేవ, రాజకీయ నేత(హైదర్‌బస్తీ) డా.గౌర్సా జయకు 'గ్లోబల్ పీస్ అవార్డు'ఇదే వేదికపై అందుకున్నారు. తల్లి తనయుడు పురస్కారాలను అందుకోవడం ఓ అరుదైన దృశ్యం:



రవీంద్ర భారతి లో ఈ నెల 15 వ తేదీన నిర్వహించే ప్రముఖ గాయకులు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం గారి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలంటూ సినీ నటులు శుభలేఖ సుధాకర్ ఆదివారం మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఆహ్వానం అందజేశారు.

## కృష్ణ గోపాల్ సేవా సమితి వారిచే ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరంలో పాల్గొన్న కటికరెడ్డి అరవింద్‌రెడ్డి

అరవింద్‌రెడ్డిని శాలువాతో సత్కరించిన సేవా సమితి ప్రతినిధులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం సాహెబ్‌నగర్ శ్రీత్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం జరిగింది. వైద్య శిబిరంలో కాలనీల వాసులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షించిన వైద్యులు అవసరమైన వారికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమానికి బిఎన్‌రెడ్డినగర్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని అరవింద్‌రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, ఈ.సి సభ్యుడు సిద్దార్ద పొల్కం, సునీల్, సురేష్‌స్వామి, దినేష్ విజయ్ గోయల్, నాగనాథ్‌లోకేష్, ముఖ్య సలహాదారులు రాజేష్ అగర్వాల్ లు అరవింద్‌రెడ్డితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్‌ఎస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు మనోజ్‌గౌరిశెట్టి, మాజీ వార్డు కమిటి సభ్యులు గంగం శివశంకర్‌లను శాలువాతో సత్కరించారు.

# ఘనంగా జిట్టా రాజశేఖర్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

## వనస్థలిపురంలో పేదలకు అన్నదానం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఆర్ఎస్ సీనియర్ నాయకులు, హ్యాట్రిక్ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు శనిఆరం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వనస్థలిపురంలోని కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కాలనీల వాసులు విచ్చేసి రాజశేఖర్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిట్టా అభిమానులు వనస్థలిపురం కాంప్లెక్స్‌లో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యల ఉంటు ప్రజల ఆశీర్వాదంతో ముచ్చటగా మూడు సార్లు కార్పోరేటర్‌గా ఎన్నికై ప్రజల ఆదరాబిమానులు చూరగొన్న మా అభిమాన నాయకుడు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



# నకిలీ ఆవు నెయ్యిని అమ్ముతున్న నిందితుడిని పట్టుకున్న నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్-మోండా మార్కెట్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నకిలీ ఆవు నెయ్యిను అమ్ముతున్న ఓ నిందితుడిని నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేకంగా మార్కెట్ పోలీసులతోకల్సి పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....సికింద్రాబాద్‌లోని సెకండ్ బజార్ ప్రాంతానికి చెందిన అన్నమలి సాయినాథన్ (68)మోండా మార్కెట్ సమీపంలో టిఫిన్ సెంటర్‌ను నడిపేవాడని,టిఫిన్ సెంటర్ సరిగ్గా నడవడకపోవడంతో తీవ్ర నష్టాలు వచ్చాయని ఆయన తెలిపారు. చివరి ఒకరి సలహా మేరకు ఆవు నెయ్యి వ్యాపారానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని చెప్పడంతో, నిషేధిత నెయ్యిను తన నివాసంలోనే పెట్టుకున్నాడన్నారు. ఈ నెయ్యిలో కొబ్బెర నూనె,పామ్ ఆయిల్,డాల్డా,ఆహార రంగులనుకల్పి,అందమైన ప్యాకెట్లలో నకిలీ నెయ్యి నింపి,లీటర్ ప్యాకెట్లను స్థానిక మార్కెట్‌లోగల పూజా దుకాణాలకు,సామాన్య ప్రజలకు అమ్మేవాడని ఆయన చెప్పారు. ఈ నకిలీ నెయ్యిను సేవించిన వారికి ఆరోగ్య సమస్యలు నెలకొనడంతో, స్థానికులు నెయ్యిమీద అనుమానం వచ్చి,పరీక్షించగా, అక్కడ నకిలీ నెయ్యి తయారు చేస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, మార్కెట్ పోలీసులతోకల్సి తమ పోలీసులు నకిలీ నెయ్యి నిందితుడి ఇంటిపై దాడిచేసి, అతన్ని అదుపులోకి తీసుకుని,200 కిలోల నకిలీ నెయ్యి ప్యాకెట్లు,మిషన్,ప్యాకింగ్ కవర్,ఓ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు,దీని విలువ సుమారు లక్షన్నర ఉంటుందని డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో నార్త్‌జోన్ ఇన్‌స్పెక్టర్ కె. చంద్రశేఖర్,మార్కెట్ ఇన్‌స్పెక్టర్ వి. రాంచందర్,ఎస్.ఐ. సాయినాథ్‌రెడ్డితోపాటు నార్త్ జోన్ టీమ్,మార్కెట్ పోలీస్ టీమ్‌లు పాల్గొన్నారు.

# ఎండిఎంఏను సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసిన నగర పోలీస్-హెచ్ఎన్ఈడబ్ల్యు-మాసబ్‌ట్యాంక్ పోలీసులు

## సుమారు నాలుగున్నర లక్షల విలువైన ఎండిఏంఏ స్వాధీనం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః గుట్టుచప్పుడు కాకుండా మాసబ్‌ట్యాంక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎండిఏంఏను సరఫరా చేస్తున్న ముగ్గురు నిందితులను నగర పోలీసులు,' వాచ్ఎన్ఈడబ్ల్యు పోలీసులు ప్రత్యేకంగా మాసబ్‌ట్యాంక్ పోలీసులతోకల్సి ఎంతో చాకచక్యంగా వ్యవహరించి,ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి రూ.4,65,000ల విలువైన ఎండిఎంఏను,మూడు సెల్‌ఫోన్లను,ఓ ఫోర్ వీలర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నగర టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....ప్రకాశం జిల్లా పేర్నమెట్ట ప్రాంతానికి చెందిన ఉప్పుటూరి కార్తిక్ (37),ఇతను ఎండిఎంఏ ప్రధాన పెడ్లర్,మల్కాజిగిరిలోని నేరెడ్‌మెట్‌కు చెందిన చిరుమామిళ్ల బాలాజీ (32) సబ్ పెడ్లర్‌గా వ్యవహరిస్తున్నాడు.జీడిమెట్లకు చెందిన తాండ్ర దీపక్ (29)లు స్నేహితులు. వీరంతా దురవ్యసనాలకు అలవాటుపడి,ఆర్థిక ఇబ్బందులు పట్టిపీడిస్తుండడంతో, సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు ఎండిఏంఏను సరఫరాచేసి,అధికంగా డబ్బులు సంపాదించవచ్చనే దిశగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఎండిఏంఏను చిన్న పాకెట్లలో నింపి,అధిక ధరకు రహస్యంగా అమ్ముతూ అధిక లాభాలను గడిస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీమైన



సమాచారం లభించిందని ఆయన పేర్కొన్నారు. తమ పోలీసులు ప్రత్యేకంగా మాసట్‌ట్యాంక్ పోలీసులతోకల్సి దాడులు నిర్వహించి, నిందితులనుంచి సుమారు నాలుగున్నర లక్షల విలువైన ఎండిఏంఏను,సెల్‌ఫోన్లను,ఫోర్ వీలర్‌ను స్వాధీనం చేసుకుని,ముగ్గురుని అరెస్టుచేసి, రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి,ఎస్.ఐ. బి. మనోజ్‌కుమార్,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీనివాస్‌రావుమాసబ్‌ట్యాంక్ పోలీసులు పాల్గొన్నారు.

# వీజిఆర్ యూత్ అసోసియేషన్ లోగో ఆవిష్కరించిన రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్ బస్తీలో కేశవనగర్ డెవలప్మెంట్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వి జి ఆర్ యూత్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి రవి కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల్లో కేశవ నగర్ బస్తీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం దాదాపు 95 శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. యువత సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, వి జి ఆర్ యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాల ద్వారా కేశవ నగర్‌ను ఆదర్శ బస్తీగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు శ్రీరాములు, ఈశ్వర్, బిక్షపతి, హనుమంతు, రాజేందర్, కిషన్ గోలి, రాజు, శ్రీను, యాదయ్య, గోవింద్, శ్రీశైలం, రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే కేశవ నగర్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు నరసింహ, యాదయ్య, ప్రధాన కార్యదర్శులు శివ, నాగరాజు, కుమార్, జాయింట్ సెక్రటరీ గణేష్, వీరేశ్, వెంకటేష్, వంశీధర్, ట్రెజరర్ కర్ణ, హరి బాబు, దేవరాజ్, హనుమంతు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నవీన్, నరసింహ, పవన్, కురుమంతు, శివ, కార్తీక్, తరుణ్, కిట్టు, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంతో అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షులు చెట్టి లాల్ శర్మ మృతి

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విశ్వకర్మ నాయకులు

## శర్మ మృతి విశ్వకర్మ జాతి అభ్యున్నతికి తీరని లోటు

## అఖిల భారత విశ్వక్మ మహాసభ తెలంగాణ అధ్యక్షులు కౌలె జగన్నాథం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవృద్ధాప్యంతో అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షులు చె ట్టి లాల్ శర్మ మృతి చెందారని, ఆయన మరణం విశ్వకర్మ జాతి అభ్యున్నతికి తీరని లోటని విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. శర్మ మృతి ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షులుగా 29 రాష్ట్రాలలో విశ్వ బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన శర్మ లేని లోటు పూడ్చలేనిదన్నారు. శర్మ ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా నేడు విశ్వకర్మ జాతి, ముఖ్యంగా యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా శర్మ మృతికి నివాళ్లు అర్పించిన వారిలో విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, అసిస్టెంట్ జనరల్ స్రెటరీ వై.రాజశేఖర్, ఉండవల్లి కృష్ణారావు, బి. సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిటి, మండల కమిటి ప్రతినిధులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# వ్యక్తి అదృశ్యం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ వాసి లచ్చపేట ఆనంద్ అదృశ్యమయ్యాడు. ఈ మేరకు అతని భార్య లచ్చపేట మంజుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదృశ్యమైన లచ్చపేట ఆనంద్ వయస్సు 45 సంవత్సరాలు ఉంటుందని, వృత్తి బార్బర్, ఇందిరమ్మ కాలనీలో నివాసముండే ఇతను ఈనెల 9వ తేదీన ఇంట్లో రూమ్ అద్దె డబ్బులు తీసుకొని చెప్పకుండా వెళ్లిపోయాడు తిరిగి రాలేదు. ఆనంద్ ఎత్తు 5 అడుగుల రెండు అంగుళాలు, ఛామన ఛాయ రంగు కలిగి ఉంగాడు. ఆచూకి తెలిసిన వారు వనస్థలిపురం పి.ఎస్ 8712662280, 8712662300 ఫోన్ నెంబర్‌లలకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

# కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన హరిహరపురం కాలనీ వాసులు

## సమస్యల పరిష్కారానికి వినతి పత్రం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియషన్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు డి విజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కాలనీలోని రోడ్లు, చెరువు అవుట్ లెట్, సీనియర్ సిటిజన్ భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరుతు వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన అరవింద్‌రెడ్డి సమస్యలన్నింటిని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ ప్రసిడెంట్ శంకర్‌గౌడ్, వైస్ ప్రసిడెంట్ మురళిక్రిష్ణ, జనరల్ సెక్రటరీ సందీప్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ పి.నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పృధ్వీ, ట్రెజరర్ రఘుపతి, సభ్యులు రాములు, స్వతంత్రరెడ్డి, రంగనాదం, సంతోష్‌కుమార్, తొలసన్న, బ్రహ్మరెడ్డి, ప్రసాద్, ఈశ్వర్‌రావు, మూర్తి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

# హై కోర్టు అడ్వకేట్‌గా దాసరి కార్తీక్ యాదవ్

## శుభాకాంక్షలు తెలిపిన తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః ఎల్బీనగర్ యశోదనగర్ కాలనీకి చెందిన దాసరి కార్తీక్ యాదవ్ శనివారం హై కోర్టు అడ్వకేట్‌గా ప్రమాణం స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ యాదవ్‌ను వారి తల్లిదండ్రులు దాసరి వసంత అజయ్‌కుమార్ యాదవ్‌లు, పలువురు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

# 25 బస్తీలను ఉమ్మడిగా ఉంచండి.. డివిజన్‌గా ఏర్పాటు చేయండి

## – ఎస్‌పీఆర్‌హిల్స్ డివిజన్ సాధన సమితి డిమాండ్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. పాలనాపరమైన సౌకర్యం మేరకు తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్విభజన కారణంగా ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం వేగవంతం అవుతుందని మాకు సంతోషం కలుగుతుంది కాని బస్తీలను విడదీసి ఏర్పాటు చేయనున్న డివిజన్ల ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతారో స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు ఆలోచన చేయడం లేదని ఎస్పీఆర్‌హిల్స్ డివిజన్ సాధన సమితి నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎస్పీఆర్‌హిల్స్ కూడలిలోని రెండు బొమ్మల వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 102 డివిజన్‌గా ఉన్న రహ్మత్‌నగర్‌ను విభజించి రహ్మత్‌నగర్ 211 అలాగే 212 వార్డుగా కార్మికనగర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రతిపాదనలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇందుకు కారణం గత 40 సంవత్సరాలుగా ఉమ్మడి కుటుంబముగా ఉన్న ఎస్పీఆర్‌హిల్స్ 25 బస్తీల ప్రజలు మూడు ముక్కలుగా విడిపోవడం. 25 బస్తీలలో కొన్ని బోరబండ, కార్మికనగర్ మరి కొన్ని రహ్మత్‌నగర్ డివిజన్‌లోకి చేర్చడం న్యాయం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. పాలనాపరంగా ప్రజలకు చేరువ అవ్వాలని ప్రభుత్వం చేపడుతున్న ఈ వార్డుల పునర్విభజనకు తగు న్యాయం జరుగాలంటే 25 బస్తీలు, 80 వెయిల జనాభా, 36 పోలింగ్ బూతులు ఉన్న ఎస్పీఆర్‌హిల్స్‌ను డివిజన్‌గా ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎస్పీఆర్‌హిల్స్‌ను 212వ వార్డుగా ఏర్పాటు చేసి కార్మికనగర్‌ను ఈ డివిజన్ పరిధిలోకి తీసుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, 46 పోలింగ్ బూత్‌ల ద్వార ప్రజలకు సేవ చేసే అవకాశం ఈ డివిజన్ నాయకులకు ఉంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రజా నాయకులు, పేద ప్రజల ఆశాకిరణంగా వెలుగొందుతున్న దివంగత నేత పీజేఆర్ ఏర్పాటు చేసిన ఎస్పీఆర్‌హిల్స్‌ను విడదీయవద్దని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తు ఎస్పీఆర్‌హిల్స్ ఉమ్మడి బస్తీల ఐఖ్యత వర్ధిల్లాలి ఉంటు నినాదాలు చేశారు. మా డిమాండ్‌ను తెలియజేస్తు త్వరలో ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ శాఖ కమీషనర్, స్థానిక పోలీస్ స్టేషన్లలో వినతి పత్రం అందజేయనున్నామని ఎస్‌పీఆర్‌హిల్స్ డివిజన్ సాధన సమితి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు బస్తీల నేతలు జేపీ.జ్ఞానేశ్వర్, సంజీవ రావు, వినోద్ కుమార్, ఓర్సు అదువయ్య, ఆండాలు, ఎం.తిరుపతి, యాదయ్య, టీ.రాజు, నందు నాయక్, అంజనేయులు, సుబ్బారావు, శాంతకుమార్, ఎం.రాజు, కృష్ణ యాదవ్, బి.రమేష్ , కేశవులు, వెంకటేష్ యాదవ్, వసంత్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట్‌లోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను సందర్శించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు సరిత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శామీర్‌పేట్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే బి.సి.వెల్ఫేర్ గురుకుల పాఠశాలలను శనివారం బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు సరిత సందర్శించారు. హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శామీర్‌పేట్ బ్రాంచ్‌లో సుమారు 1200 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు గుర్తించారు. పాఠశాలలో పిల్లల సంఖ్యకు తగినంత వాష్‌రూములులేవని,ఉన్న వాటికి తలుపులు కూడా లేకపోవడంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నట్లు కమీషన్ దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావడంలేదని,కొందరు ఉపాధ్యాయులు పిల్లలపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని,పిల్లలు కమీషన్ సభ్యురాలి దృష్టికి తీసుకువచ్చారు. స్కూల్ ఇన్‌ఛార్జీ నిర్లక్ష్యంవల్లనే ఈ సమస్యలు తలెత్తుతున్నాయని పిల్లలు ఆవేదనను వ్యక్తంచేశారు. పిల్లలు తెలిపిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడిన సరిత, వారం రోజుల్లో అన్ని సమస్యలను సరిదిద్ది విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె ఆదేశించారు. నీటి సమస్య కారణంగా పలువురు పిల్లలకు చర్మ సంబంధిత దురదలు, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లు గమనించిన ఆమె, వెంటనే పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు అధికారులు తక్షణమే స్పందించి, పిల్లల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని ఆమె స్పష్టంచేశారు. పిల్లలపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రస్తుతం పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్న నేపథ్యంలో యాజమాన్యం వెంటనే భవనానికి మరమ్మతు పనులు చేపట్టి తగిన సౌకర్యాలు మెరుగుపర్చాలని ఆమె సూచించారు.

## పురానాపూల్ గాంధీ బొమ్మ ప్రాంతంలో ఆపస్మారకస్థితిలో పడిఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన మంగళ్‌హాట్ పోలీసులు




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః పురానాపూల్ చౌరస్తా గాంధీ బొమ్మ ప్రాంతంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి దేహం ఆపస్మారక స్థితిలో పడి ఉండడంతో,ఆ వ్యక్తిని చికిత్సకోసం ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించడగా,చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఎస్.ఐ. శృతి తెలిపిన వివరాల ప్రకారం.....ఈనెల 10వ తేదిన పురానాపూల్ చౌరస్తా గాంధీ బొమ్మ బస్ స్టాప్‌వద్ద ఓ గుర్తు తెలియని 45నుంచి 50ఏళ్ళ వయస్సుగల వ్యక్తి దేహం ఆపస్మారకస్థితిలో పడి ఉన్నట్లు స్థానిక పోలీసులకు తగిన సమాచారం లభించడంతో తమ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి వెంటనే 108కు డయిల్ చేసి,అంబులెన్స్‌ను రప్పించి,ఆపస్మారక స్థితిలోఉన్న వ్యక్తిని అంబులెన్స్‌లోకి ఏక్కించి, ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, వైద్య చికిత్సలు అందించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్.ఐ. శృతి తెలిపారు. మృతి చెందిన వ్యక్తి చెక్స్ షర్ట్,బ్రౌన్ కలర్ పాయింట్ ధరించినట్లు, 5.6 అడుగుల ఏత్తు,ఛామన ఛాయ ఉంటాడని ఎస్.ఐ. తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తికి సంబంధించిన కుటుంబీకులు,సంబంధితులు ఏవరైనా ఉంటే,నేరుగా తమ పోలీస్ స్టేషన్‌ను సందర్శించాలని ఎస్.ఐ. తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్‌రాష్ట్ర హాష్ ఆయిల్ సప్లయర్‌ను పట్టుకున్న హెచ్‌యన్‌ఈడబ్యు–లంగర్‌హౌజ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్‌రాష్ట్ర హాష్ ఆయిల్ అస్సామీ సప్లయర్,పెడ్లర్,డెలివరీ బాయ్‌లనులనుంచి సుమారు 70లక్షల విలువైన డ్రగ్ హాష్ ఆయిల్,గంజాయి,హోండా ఏవిఏటర్,ఐదు ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. గైక్వాడ్ వైభవ్ రఘునాధ్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన పౌల్ ఖిల (33),కృష్ణ జల్లా (31),ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైకుంఠరావు (33), మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన డెలివరి బాయ్ బాలాజీ(42),శ్రీకాకుళం జిల్లాకు చెందిన చైతన్య (17)లుకల్సి డబ్బు సంపాదకోసం ఏకంగా హాష్ ఆయిల్,గంజాయిని రహస్యంగా ఒడిశానుంచి, శ్రీకాకుళంనుంచి తక్కువ ధరకే హాష్ ఆయిల్‌ను కొనుగోలుచేసి,వీటిని ఎంతో చాకచక్యంగా నగరానికి తీసుకువచ్చి, ధూల్‌పేట్‌లో సాచెట్‌ప్యాకెట్లను తయారి చేయించి,డెలివరి బాయ్స్‌ద్వారా అమ్మకాలు చేయించేవారని డి.సి.పి. తెలిపారు. వీర ందరు దీన్ని విద్యార్థులకు,ఐ.టి. ప్రొఫెసర్లకు, డాక్టర్లకు,ఇతర ప్రైవేట్ ఉద్యోగులు డ్రగ్స్ బారినపడిపోయేవిధంగా చేసినట్లు బాధితులు ప్రత్యేకంగా ఎస్.ఐ.కి ఫిర్యాదు చేశారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమా చారం మేరకు అక్రమంగా హాశ్ ఆయిల్, గంజాయిని అమ్ముతున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, శనివారం దాడులు నిర్వహించి,ఐదుగురిని అదుపులోకి తీసుకుని,వారివద్దనుంచి సుమారు రూ.70లక్షల విలువైన డ్రగ్ హాష్ ఆయిల్,గంజాయి,హోండా ఏవియేటర్,ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. ఈ దాడి కేసులో హెచ్‌ఎన్‌ఈడబ్ల్యు ఇన్‌స్పెక్టర్ జి.ఎస్.డేనియల్,లంగర్‌హౌజ్ ఇన్‌స్పెక్టర్ సి. వెంకటరాములు,ఎస్.ఐ.లు బి. వెంకట్‌రాములు,రాంబాబుతోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఆస్తి పత్రాలు పోయాయి

### దొరికిన వారు అందివ్వగలరు : సీనియర్ సిటిజన్ ఎన్.వి నరసింహారావు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతన కూతురు స్వాతిరావు ఆస్తిపత్రాలు డిసెంబర్ 1 వ తేదీన నా నివాసం శారదానగర్ నుంచి వనస్థలిపురం జీరాక్స్ సెంటర్‌కు వెలుతుండగా మార్గ మధ్యంలో ఎక్కడో పడిపోయాయి దొరికిన వారు అందజేయాలని వనస్థలిపురం శారదానగర్ వాసి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఎన్.వి, నర్సింహరావు వేడుకున్నారు. పడిపోయిన తన కూతురు స్వాతిరావు డాక్యుమెంట్ సంఖ్య 5158/2024, తేదీ 22 -07- 2024ద్వారా అధీకృత ప్రతినిధి (జి.పి.ఎ) నాకూతురు యన్.స్వాతి రావు ప్లాట్ 142, విస్తీర్ణం 100 గజాలలకు సంపూర్ణ హక్కుదారు అని, భూమి సర్వేనెంబర్ 17అ, 17 ఆ, 27 అ, 27 ఆ, జూకల్ గ్రామ పంచాయితి, శంసాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా డాక్యుమెంట్ సంఖ్య 3526 శంషాబాద్ సబ్ రిజిస్ట్రేషన్ అని, ఈ డాక్యుమెంట్ ఏ విధమైన తనఖాలో లేదని, ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినట్టయితే శారదానగర్‌లోని ప్లాట్ నెంబర్ 6, హౌజ్ నెంబర్ 5-4-1551/3, రోడ్ నెంబర్ 16 లో అందజేయాలని ఈ సందర్భంగా నరసింహారావు కోరారు.

## వనస్థలిపురం సిద్దార్థ పాఠశాలలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమారుతున్న విధ్యా విధానానికి అనుగుణంగా విధ్యార్ధులు ఉన్నతులుగా ఎదగాలన్న సంకల్పంతో పదవ తరగతి తర్వాత ఏ కోర్సు ఎంచుకోవాలి ఏ విధంగా ముందుకు సాగాలన్న విషయంపై వనస్థలిపురం లోని సిద్దార్ధ పాఠశాలలో కేరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. నిపుణులైన ఆధ్యాపకులు విచ్చేసి విధ్యార్ధులకు చక్కని దిశా నిర్ధేశాలను అందజేశారు. సమాజంలోని ప్రతి ఒక్క విధ్యార్ధి చదువుకోవాలన్న సంకల్పంతో వనస్థలిపురంలోని సిద్దార్ధ విధ్యా సంస్థలు పని చేస్తున్నాయని అందులో భాగంగా వారు ఉన్నత చదువులకు ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న సూచనలు, సలహాలు అందించాలనే ఆశతో పాఠశాలలో కేరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించామని సిద్దార్ధ విధ్యా సంస్థల చైర్మన్ కె. ఇంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ఇలాంటి చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల హర్సం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, డైరెక్టర్ నాగార్జున, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిత్రా లే అవుట్‌లో సీనియర్ మహిళలకు నడక పోటీ

### విజేతలకు బహుమతుల ప్రధానం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃచిత్రా లే అవుట్ ఉమెన్స్ వాకర్స్ క్లబ్ – లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ హైట్స్ వారి ఆధ్వర్యంలో సీనియర్ మహిళలకు నడక పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు పోచంపల్లి సబితా ఇంద్రసేనారెడ్డి వారి ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాకర్స్ సభ్యులు జ్యోతి, కవితారెడ్డి, వన జారెడ్డి, రామేశ్వర, విజయలక్ష్మి, పరిమళ, రాజేశ్వరి, సుమతి, లక్ష్మి, హరిని ఇతర కాలనీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.

# బిఎంఎస్ యూనియన్ వారి జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల చౌరస్తాలో కుత్బుల్లాపూర్ మండల్ బి.ఎం.ఎస్ యూనియన్ వారి జెండాను బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. కార్మికులకు ప్రభుత్వం అందించే ప్రమాద బీమా, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికే అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు రవిశంకర్ యూనియన్ అధ్యక్షులు వెంకట్ మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిఎంఎస్ నాయకులు శ్రీవాత్సవ, శంకర్, బాలయ్య, శేఖర్, రాజు, కాశయ్య గోవింద్, ఎట్టయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంటా సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే, నాగేష్, నరేందర్ రెడ్డి సమ్మెనేత బాల మల్లేష్, రాయ్, అనిల్, ఆనంద్ బాబు, బేకు అశోక్, కాలే గణేష్, జయం చారి, చెరుకూరి కృష్ణ, రాజు యాదవ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

### కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





కొంపల్లి మేజర్ న్యూస్ : యువత స్వశక్తితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించి అభివృద్ధి చెందాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం 119 డివిజన్ సీనియర్ నాయకులు మోహన్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్ లు ఆదివారం డైమండ్ పాయింట్ చౌరస్తాలో మధురై తాటి బెల్లం టీ, కాఫీ, స్టాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ లు హాజరై రిబ్బన్ కట్ చేసి స్టాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఇష్టపడి, కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో 119 డివిజన్ సీనియర్ నాయకులు కుతాడి రవికుమార్, బుర్రి యాదగిరి, శ్యామ్, మక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో సమయాంతర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, కీసరలో 5వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, సాంస్కృతిక వైభవంతో నిర్వహించబడ్డాయి. మంచి చెడుపై, ధర్మం అధర్మంపై విజయం సాధించడమే అన్న భావాన్ని ప్రతిబింబించే 'సమయాంతర్' అనే ఇతివృత్తంతో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ శ్రీ సుశీల్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్, కల్నల్ రమేష్ కుమార్ హాజరు కాఈగా గే మోటివేషనల్ స్పీకర్ మరియు ఐఏఎస్ మెంటార్ ఆకెళ్ల రాఘవేంద్ర గౌరవ అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉత్తేజపరిచే సందేశాన్ని అందించారు.విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు సమయాంతర్ ఇతివృత్తాన్ని అద్భుతంగా ప్రతిబింబిస్తూ, నైతిక విలువలు, ధైర్యం, సత్యం మరియు ధర్మ మార్గాన్ని ప్రతిపాదించాయి.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీలత విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, వారి సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల తీసుకుంటున్న కృషిని వివరించారు.

## జంతు పోషణ, స్మార్ట్ ఫీడ్ టెక్నాలజీలో విప్లవానికి బీజం

**- ఇండియా, నార్వే మద్దతుతో ఎల్మెంటోజ్ రీసెర్చ్‌కు సీడ్ ఫండింగ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పౌల్ట్రీ, ఆక్వాకల్చర్, పెట్ ఫుడ్ రంగాల కోసం ప్రెసిషన్ యానిమల్ హెల్త్ న్యూట్రిషన్, స్మార్ట్ ఫీడ్ సొల్యూషన్స్ అభివృద్ధిలో ముందుండే ఎల్మెంటోజ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ తన తొలి సీడ్ ఫండింగ్ రౌండ్ విజయవంతంగా ముగించింది. ఈ పెట్టుబడి భారతదేశం, నార్వేలోని ఏంజెల్ ఇన్వెస్టర్ల నుంచి లభించింది. ఈ సందర్భంగా ఎల్మెంటోజ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ జయశంకర్ దాస్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రధాన దేశమైన భారతదేశం, కేవలం ఆహార భద్రతకే కాదు, పోషక భద్రతకు కూడా అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎల్మెంటోజ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ సహ-వ్యవస్థాపకులు, సీటీఓ డాక్టర్ పద్మజ మోహంతి మాట్లాడుతూ పురుగులు ప్రకృతిలోనే అత్యంత సమర్థవంతమైన బయో-కన్వర్టర్లు అన్నారు. ఎల్మెంటోజ్‌లో అవే సస్టైనబుల్ ప్రోటీన్ భద్రతకు ప్రధాన శక్తిగా మారుతున్నాయన్నారు. ఈ సందర్భంగా నార్వేకు చెందిన ఏంజెల్ ఇన్వెస్టర్ క్రిస్టెన్ హ్యీమ్ మాట్లాడుతూ పోషక భద్రత ప్రపంచంలోనే అత్యంత అత్యవసరమైన అంశంగా మారుతుందన్నారు. ఎల్మెంటోజ్ నిర్మిస్తున్నది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదని, ఇది సస్టైనబుల్ ఫుడ్ సిస్టమ్స్ భవిష్యత్తును రూపుదిద్దే మార్పు తెచ్చే ప్లాట్‌ఫామ్ అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : కూన శ్రీశైలం గౌడ్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో రోజువారీ కార్యాచరణలో భాగంగా గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్, జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప ప్రజల ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిశారు. ఈ సందర్భంగా గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్లో నూతన బ్రిడ్జ్ ఏర్పాటుకు కృషి చేయాలని, అలాగే జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని బడానాయకుల నుండి రక్షించాలని కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తారసింగ్, వైస్ ప్రెసిడెంట్ సతీష్, సాయిలు, జనరల్ సెక్రటరీ రాజారెడ్డి పింగళి, కార్యవర్గం సభ్యులు, రాజీవ్ గృహకల్ప కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రెసిడెంట్ పరిసేర్ల లక్ష్మణ్ రావు, వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, రాము, ముస్తఫా, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ యువరాజ్, కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలపై ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్ 2025



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : వేగంగా మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసే లక్ష్యంతో "రేపటి ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాల నిర్మాణం" అనే అంశంపై ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్%-%2025ను ఎక్సలెన్సియా స్కూల్స్ %�ḍ% జూనియర్ కాలేజీలు, క్వాంటియం ఇంటర్నేషనల్ స్కూల్ సహకారంతో హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. విద్య, పాలన, సాంకేతికత, కార్పొరేట్ లెర్నింగ్ రంగాల్లో అనుభవజ్ఞులైన జాతీయ స్థాయి నాయకులు ఈ సదస్సులో పాల్గొని తమ అనుభవాలు, సూచనలు పంచుకోనున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు నేటి విద్యా వ్యవస్థలో ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ అవసరాలపై స్పష్టతనిచ్చే ఉద్దేశంతో ఈ కాన్‌క్లేవ్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మార్కులు, డిగ్రీలకే పరిమితం కాకుండా విమర్శనాత్మక ఆలోచన, అనుకూలత, నైతిక నాయకత్వం, జీవితాంతం నేర్చుకునే దృక్పథం వంటి నైపుణ్యాల ప్రాధాన్యతపై విస్తృతంగా చర్చ జరగనుంది. ఈ కార్యక్రమంలో డా. జయప్రకాశ్ నారాయణ్ (మాజీ ఐఏఎస్), శ్రీ డి. చక్రపాణి ఐఏఎస్ (రిటైర్డ్), డా. రాఘవేంద్ర హునస్గి (గ్లోబల్ సీఈఓ, టెక్నాలజిస్ట్), శ్రీ తిరుమల అరోహి మామునూరు (కాగ్నిజెంట్ చీఫ్ లెర్నింగ్ ఆఫీసర్) వంటి ప్రముఖులు పాల్గొననుండగా, అంతర్జాతీయ స్థాయి లీడర్‌షిప్ కోచ్ ప్రొఫెసర్ సత్య కిరణ్ శాస్త్రి మోడరేటర్‌గా వ్యవహరించనున్నారు.డిసెంబర్ 13న మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సైబర్ గార్డెన్స్‌లో జరిగే ఈ కాన్‌క్లేవ్ విద్యార్థుల భవిష్యత్తు ప్రయాణానికి దిశానిర్దేశం చేస్తుందని, తల్లిదండ్రులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్




కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్ లో ద్రోణ చారి స్వామి వారి నివాసంలో ఆదివారం ఘనంగా అయ్యప్ప స్వామి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, వెంకటేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు అంజన్ గౌడ్, మెట్ల శ్రీను, స్థానికులు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



గౌరీ శంకర్ కాలనీ లో జంగయ్య గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహాపడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పి విజయ రెడ్డి. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

## ఘనంగా దూద్ బౌలి శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయ

**మూడవ వార్షిక మహోత్సవ కార్యక్రమం**



చార్మినార్, మేజర్ న్యూస్: దూద్ బౌలి శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయ మూడవ వార్షిక మహోత్సవ కార్యక్రమం ఆదివారంనాడు ఘనంగా జరిగింది. అమ్మవారి మహా అలంకరణ. అభిషేకం లోతోపాటు మహిళలచే కుంకుమార్చన, మహా హారతి ఘనంగా నిర్వహించారు. అనంతరంతీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైనీరుముత్యాలమ్మ దేవాలయం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దోరేటి ఆనంద్ గుప్త. అధ్యక్షులు కట్టా వెంకటాచలం ముదిరాజ్, ఉపాధ్యక్షులు వలబోజు శ్రీనివాస చారి. ప్రధాన కార్యదర్శి కట్టనరసింహారావు ముదిరాజ్. కోశాధికారి బుస్సా సంతోష్ కుమార్ గుప్తా, ఆలయ కమిటీ ప్రతినిధులు రాజుతో పాటు వాసవి భవనం ట్రస్ట్ ప్రతినిధులు నాగమల్ల సాంబయ్య. కూన లక్ష్మణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎమ్‌డిఏ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**- ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ - హుడా ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంలో ప్రత్యేక కార్యక్రమం**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి ): సికింద్రాబాద్‌లోని చారిత్రక 'పైగా ప్యాలెస్' ఆదివారం నాడు ఒక అపురూపమైన ఆత్మీయ సమ్మేళనానికి వేదికైంది. దశాబ్దాల పాటు కలిసి పనిచేసి, పదవీ విరమణ అనంతరం వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన హెచ్ఎమ్‌డిఏ మాజీ ఉద్యోగులంతా ఒకే చోట చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసు కున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ విశ్రాంత ఉద్యోగుల సమ్మేళనానికి విశేష స్పందన లభించింది. సంస్థలో సుమారు 423 మంది విశ్రాంత ఉద్యోగులు ఉండగా, వారిలో అత్యధికులు ఈ కార్యక్రమానికి హాజరై, తమ పాత మిత్రులతో స్నేహాభివందనాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎమ్‌డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఆత్మీయ కలయికకు అవసరమైన పూర్తి లాజిస్టిక్ సహకారాన్ని హెచ్ఎమ్‌డిఏ యాజమాన్యం అందించడం విశేషం.

ఈ సమ్మేళనానికి 'పైగా ప్యాలెస్'ను వేదికగా ఎంచుకోవడం వెనుక బలమైన కారణం ఉంది. 1975 అక్టోబర్ 2న హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ గా ఆవిర్భవించిన ఈ సంస్థ, సుమారు మూడు దశాబ్దాలకు పైగా ఇదే భవనంలో కార్యకలాపాలు సాగించింది. ఆ తర్వాత కార్యాలయం తార్నాకకు, అనంతరం అమీర్‌పేటలోని స్వర్ణజయంతి కాంప్లెక్స్‌కు మారినప్పటికీ, విశ్రాంత ఉద్యోగులకు మాత్రం పాత ఆఫీసు అయిన పైగా ప్యాలెస్‌తో విడదీయరాని భావోద్వేగ అనుబంధం ఉంది.




హైదరాబాద్ నగరాభివృద్ధి కోసం ప్రత్యేక అథారిటీ ఏర్పడి 50 సంవత్సరాలు (గోల్డెన్ జూబ్లీ) పూర్తయిన శుభతరుణం ఇది. ప్రస్తుతం హెచ్ఎమ్‌డిఏగా విస్తరించిన నాటి హుడా ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, ప్రస్తుతం ఖాళీగా ఉన్న పాత కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

?తమను గౌరవించి, ఇంతటి ఘనమైన కార్యక్రమానికి సహకారం అందించిన కమిషనర్‌కు, హెచ్ఎమ్‌డిఏ యాజమాన్యానికి విశ్రాంత ఉద్యోగుల కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.




## మాజీ మంత్రి టీఎన్ సదా లక్ష్మీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి, తెలంగాణ వాది టిఎన్ సదాలక్ష్మి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ లేదా ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేయాలని దళిత కార్మిక కర్షక సాహితీ సంఘాల జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సదాలక్ష్మి తనయుడు టి ఎన్ వంశతిలక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ పార్టీల సంఘాల నేతలు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించి జైలు జీవితం గడపడమే కాకుండా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో టీఎన్ సదా లక్ష్మీ ప్రముఖ పాత్ర పోషించారని కొని ఆడారు. అన్ని వర్గాల మనిషి సదా లక్ష్మీ అన్నారు. నాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి నుంచి నేటి రేవంత్ రెడ్డి వరకు ముఖ్యమంత్రిగా ఆమె విగ్రహ ఏర్పాటుకు హామీ ఇచ్చారని అన్నారు. ఏళ్లు గడిచిన హామీలు మాత్రం కార్యరూపం దాల్చడం లేదని వారు ఆవేదన చెందారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. విగ్రహం ట్యాంక్ బండ్ లేదా ధర్నా చౌక్ లో ఏర్పాటు చేయడంతో పాటు జయంతి వర్ధంతులను అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. నగరంలోని ప్రముఖ పార్క్ విద్యాలయానికి ఆమె పేరు పెట్టాలని సూచించారు. ఆమె పేరుట అవార్డులను ప్రతి ఏటా ఇవ్వాలని కోరారు. తమ తీర్మానాలను మంత్రి అడ్డూరి లక్ష్మణ్ దామోదర్ రాజనర్సింహ ద్వారా ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం లను కలిసి వినతి పత్రం అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అంబేద్కరిస్ట్ జేబీ రాజు పిఎస్పీ మాజీ అధ్యక్షుడు నల్ల సూర్యప్రకాష్ సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి సీనియర్ కాంగ్రెస్ నేత గొల్లపల్లి దయానంద్ సీనియర్ బిజెపి నేత చింతా సాంబమూర్తి వాగ్గేయకారుడు మాస్టర్ జి సాహితీవేత్త రోహిదాస్ వాగుమూరి టిఆర్ఎస్ నేత విజయ్ ఆర్య తెలంగాణ ఉద్యమ నేత రామన్న ఇటుక గోపి మాదిగ జంగ్లీ నాగరాజ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక్‌నగర్ బస్తీ లేకుండా వినాయక్‌నగర్ డివిజన్ ఏంటి సారూ...?

**-అర్థం పర్థం లేకుండా మల్కాజిగిరిలో డివిజన్‌ల విభజన..! -మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లను ఎందుకు విభజించ లేదు...?**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జీహెచ్ ఎంసీ పునర్విభజనలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్ ల విభజన , కొత్త డివిజన్ ల ఏర్పాటులో అసంబద్ధంగా ఉన్నాయని వీటిని సవరించాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి, అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆమె, మల్కాజిగిరి సర్కిల్ అధికారులకు తన అభ్యంతరాలను వెల్లడిస్తూ, పలు ప్రతిపాదనలు, సూచనలు చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన187 వినాయక్‌నగర్ డివిజన్ లో వినాయక్‌నగర్ బస్తీ (ఎ బి సి డి బ్లాక్‌లు / 29, 30 బ్లాక్‌లు) లేవన్నారు. అతి పెద్ద మురికి వాడ వినాయక్ నగర్ అని ఈ బస్తీ లో 10,000 కంటే ఎక్కువ మంది జనాభా ఉంటారని దీనిని సఫిల్‌గూడ డివిజన్ (కొత్తది)లో చేర్చటం ఏమిటని ఆమె ప్రశ్నిం చారు. వినాయక్‌నగర్ బస్తీలో ప్రధాన భాగం లేకుండా వినాయక్‌నగర్ డివిజన్ అనే పేరుకు అర్థం లేదు. ఈ డివిజన్ ప్రధాన ప్రాంతంలో తూర్పు, పశ్చిమ, ఆగ్నేయ మరియు నైరుతి కాకతీయనగర్‌లు ఉన్నం దున, ఈ డివిజన్‌కు కాకతీయనగర్ డివిజన్ అని పేరు పెట్టడం సముచితంగా ఉంటుంద న్నారు..కావున, 185 సఫిల్ గూడ ను 185 వినాయకనగర్ డివిజన్ (ప్రస్తుత 137 డివి జన్) గా, కొత్త 187 వినాయకనగర్ డివిజన్ ను 187 కాకతీయనగర్ డివిజన్‌గా పేరు పెట్టాలని నేను సూచిస్తున్నాను. 185 సఫిల్ గూడ డివిజన్: ఇది వినాయక్‌నగర్ డివిజన్ నుండి విభజించబడింది.10000 కంటే ఎక్కువ జనాభా కలిగిన వినాయక్ నగర్ బస్తీలోని మేజర్ పార్ట్ (90 శాతం) ఈ డివి జన్‌లో ఉంది (ఏబీసీడీ బ్లాక్‌లను 29, 30 బ్లాక్‌లు అని కూడా పిలుస్తారు). అలాగే, ఈ సఫిల్‌గూడ డివిజన్‌లోని ఏ ప్రాంతానికి సఫిల్‌గూడ అనే పేరు లేదు. చాలా కాలం క్రితం రైల్వే స్టేషన్ ఏర్పడిన సమయంలో, సఫిల్‌గూడ అనే గ్రామం (ఇప్పుడు మౌలాలి డివిజన్ కింద ఉన్న ఓల్డ్ సఫిల్‌గూడ అని పిలుస్తారు) ఉండేది. అందువల్ల అలా పేరు పెట్టారు. సఫిల్‌గూడ డివిజన్ అని పిలవబడే దానికి సఫిల్‌గూడ అనే పేరుతో ఒక్క కాలనీ కూడా లేదని ఆమగ గుర్తు చేశారు. ఈ కాలనీలన్నీ 1970 తర్వాతే ఉనికిలోకి వచ్చా యని, సఫిల్‌గూడ అనే పేరు అప్రస్తుతం మన్నారు. కావున దీనిని వినాయక్‌నగర్ డివిజన్‌గా కొనసాగించాలని కోరారు. ఈ గందరగోళాన్ని నివారించడానికి తన సూచ నలను అధికారులు పరిశీలించాలని ఆశిస్తు న్నానని తెలిపారు. ఇదిలా ఉంటే డివిజన్ ల విభజనలో మల్కాజిగిరి సర్కిల్ అధికారులు పక్షపాతం చూపించారని విమర్శించారు. 50, 60 వేల జనాభా ఉన్న మౌలాలి, ఈస్ట్ ఆనం ద్ బాగ్ డివిజన్ లను ఎందుకు విభజించ లేదని కార్పోరేటర్ ప్రశ్నించారు. అసలు ఏ ప్రాతిపదికన మల్కాజిగిరిలో డివిజన్ లు తమ ఇష్టం వచ్చినట్లు అధికారులు విభజిం చారో ప్రజలకు సమాధానం చెప్పాలని కార్పొ రేటర్ క్యానం రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు

## అంగరంగ వైభవంగా 'శ్రీనివాస కళ్యాణం'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని ఎంజేకాలనీలో ఆదివారం శ్రీనివాస కళ్యాణానికి అంగరంగ వైభవంగా జరిగింది. స్థానికుడు ప్రసాద్ చౌదరి ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ హాజరై, స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజ న్ మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్




మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, యశోద హాస్పిటల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ గారు మాట్లాడు తూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ , యశోద హాస్పిటల్స్ సంయుక్తంగా అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రజలకు సేవలందించడం అభినందనీయమని తెలిపారు. మారుతున్న జీవనశైలి, పర్యావరణ మార్పుల కారణంగా ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని, ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.ప్రతి ఒక్కరు నిత్యం కనీసం 40 నిమిషాల పాటు వ్యాయామం, యోగా, ధ్యానం లేదా నడక చేయాలని సూచించారు. అలాగే తాజా ఆకుకూరలు, సీజనల్ పండ్లు, పాలు, చేపలు, గుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఆల్కహాల్, పొగాకు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అనారోగ్య సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచనలు పాటించాలని కోరారు. ఆహారంలో సమయపాలన కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం నిర్వాహకులు మహేష్, మయూరి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కే. వెంకటరామరాజు, కిషోర్, హరికృష్ణ, ప్రవీణ్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, వెంకట్, శ్రీనివాస్, రమణారెడ్డి, కృష్ణ కుమార్, భాష తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# శభాష్.....! నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనార్ గారు

● ట్రాన్స్‌జెండర్ల బలవంతపు డబ్బు వసూళ్లపై ఉక్కుపాదం మోపుతామన్నందుకు నగర ప్రజలనుంచి ప్రశంసల జల్లులు ● ట్రాన్స్‌జెండర్లు ప్రజలను వేధించి బలవంతంగా డబ్బులు వసూలుచేస్తే తాటతీస్తా-అవసరంవస్తే జైలుకు పంపుతాం ● ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవప్రదంగా జీవనాన్ని గడపాలి ● రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ట్రాన్స్‌జెండర్లు సద్వినియోగం చేసుకోవాలి ● ఇకనైనా ట్రాన్స్‌జెండర్లు తమ పద్ధతిని మార్చుకుని మంచి జీవనాన్ని గడపండి ● చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకండి-అలాచేస్తే ఏంతటివారైనా కఠిన చర్యలు తప్పవు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర కొత్వాల్‌గా వి.సి. సజ్జనర్ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు రోజు రోజుకు సరికొత్త సంచలనాత్మకమైన నిర్ణయాలు,చర్యలకు శ్రీకారంచుడుతు న్నారు. అంతేగాక నగర పోలీస్ కమీషనర్ల చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేక సమావేశం పెట్టించి,వారికి గట్టీగా వార్నింగ్ ఇవ్వడమేగాక, సమాజంలో గౌరవ ప్రదంగా జీవించకుండా,ప్రజలనుంచి బలవంతంగా డబ్బులు వసూలుచేస్తే,జైలుకు పంపిస్తానంటూ హెచ్చరించడంతో, ఒక్కసారిగా నగర ప్రజలందరు నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ హెచ్చరికలకు హర్షం వ్యక్తంచేస్తున్నారు. నగరంలో ట్రాన్స్‌జెండర్ల బలవంతపు డబ్బు వసూళ్లు,వేధింపులు భరించలేకపోతున్న నగర వాసులకు ఒక్కసారిగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్లమీద విరుచుకుపడడంతో నగరవాసులు ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఇప్పటివరకు ఏ నగర పోలీస్ కమీషనర్‌కూడ ట్రాన్స్‌జెండర్లమీద గట్టీగా హెచ్చరించినా దాఖలు లేవు. అపుడప్పుడు ట్రాన్స్‌జెండర్లు ప్రజలనుంచి బలవంతంగా డబ్బులు డిమాండ్ చేసిన సమయంలో చోటుచేసుకున్న ఘర్షణలోనే స్థానిక ఇన్‌స్పెక్టర్లు,ఏ.సి.పి.లు,డి.సి.పి.లు ట్రాన్స్‌జెండర్లమీద కేసులు నమోదు చేసి,చేతులు దులుపుకున్న సంఘటనలే చోటుచేసుకున్నాయి. ట్రాన్స్‌జెండర్ల వేధింపులు,వారి సమస్యలను ఎంతో దూరదృష్టితో అర్థం చేసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, ఏకంగా వీరిని జనజీవన స్రవ ంతిలో భాగస్వామ్యం కల్పించేందుకు ఏకంగా నగర ట్రాఫిక్ పోలీసు విభాగంలో ఉద్యోగాల అవకాశం కల్పించి,ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్లను తగిన భాగస్వామ్యం కల్పించిన విషయం రాష్ట్ర ప్రజలందరికి తెలిసిందే. అయినప్పటికి, ఇంకా కొందరు ట్రాన్స్‌జెండర్లు నగరంలో ఏదైన ప్రాంతంలో, కాలనీలో కొత్త గృహ ప్రవేశం,దుకాణాల ప్రారంభోత్సవ వేడుకలు,పెళ్ళిలు,,డిన్నర్‌లు, ఆడు,మగ శిశువు జన్మించిన విషయం తెలిస్తేచాలు ఒక్కసారిగా ట్రాన్స్‌జెండర్లు ఓ గ్యాంగ్‌గా ఏర్పడి, ఆటోల్లో ఆ దుకాణాలకు,ఫంక్షన్‌హాళ్ళకు,పెళ్ళి పందిరికి,బాలింతల ఇళ్ళకు తరలివచ్చి,వారిని వేలాది రూపాయలు ఇవ్వాలంటూ వేధిస్తారని,లేకపోతే, అక్కడే కూర్చొని న్యూసెన్స్ చేస్తుంటారు.వీరి బాధ భరించలేనివారు వారిని బుజ్జగించి,వారు అడిగిన డబ్బులకు సగం మేరకు డబ్బులు ఇచ్చి చేతులుదులుపుకునేవారు. వీరి ఆరాచకాలు,ధౌర్జన్యం గురించి పోలీస్ స్టేషన్‌కువెళ్ళి ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేసేవారు. ఒకవేళ వీరితో పెట్టుకుంటే,ఏదో ఆశుభం కలుగుతుందనే సెంటిమెంట్‌తో,చాలా మంది వారి డిమాండ్ చేసిన డబ్బులకుగాను, సగం మేరకు, తమ ఆర్థిక స్థోమత బట్టి డబ్బులను అందజేసి,చేతులుదులుపుకునేవారు. ఇలా చాలా మంది బాధితులు తమ గోడును పోలీసులకు విన్నవించిన,పోలీసులుకూడ పెద్దగా పట్టించుకునేవారుకాదు. అయితే ప్రస్తుత నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌మాత్రం ట్రాన్స్‌జెండర్ల బలవంతపు వసూళ్ళపై అధికంగా ఆయనకు ఫిర్యాదులు అందడంతో, ఒక్కసారిగా ఆయన ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఇంకేముంది.....నగరం అమీర్‌పేట్‌లోని సెంటర్ ఫర్ ఏకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) ఆడిటోరియంలో శుక్రవారం 250 మంది ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేక సమావేశంను ఏర్పాటు చేశారు. మహిళా భద్రతా సి.ఐ.డి. అదనపు డి.జి.పి.చారు సిన్హా,హైదరాబాద్ జిల్లా ట్రాన్స్‌జెండర్ సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ రాజేందర్,నగర లా అండ్ ఆర్డర్ జాయింట్ సి.పి. తఫ్సీర్ ఇక్బాల్,నార్త్ జోన్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్,వెస్ట్ జోన్ డి.సి.పి. చింతమనేని శ్రీనివాస్,,మహిళా భద్రతా విభాగం డి.సి.పి. లావణ్య నాయక్ జాదవ్,సైబరాబాద్ డి.సి.పి. సృజనతోపాటు పలువురు ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్లనుద్దేశించి మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లమధ్య గ్రూపు తగాదాలు,ఆధిపత్య పోరు తరచుగా శాంతిభద్రతల సమస్యలకు,ప్రాణ నష్టానికి కారణమవుతున్నాయని,ట్రాన్స్‌జెండర్లు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే,వారు ఏంతటివారైనా కటకటాలపాలకు పంపిస్తామని హెచ్చరించారు. అంతేగాక, ట్రాన్స్‌జెండర్లపై కేసులు నమోదు అయితే,వారి భవిష్యత్తు ఎంతో నాశనం అవుతాయని,అమాయక ప్రజలను ఇబ్బందికి గురిచేస్తే,ట్రాన్స్‌జెండర్లకు జైలు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించిన విషయం నగరవాసుల్లో ఎంతో ఆనందోత్సవానికి గురిచేసింది. అయితే ట్రాన్స్‌జెండర్లకు నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా సమగ్రమైన పాలసీని ప్రభుత్వం తీసుకువస్తుందని, "ప్రైడ్ ప్లేస్" పేరుతో సమస్యలను పరిష్కరిస్తారని,ట్రాన్స్‌జెండర్లకు పోలీసులు ఏప్పటికి అండగా నిలుస్తారని,అయితే,ప్రజలను వేధించడం, శుభ కార్యాలు జరుగుతున్న ఇళ్లవద్ద, ఫంక్షన్‌హాళ్ళకు వెళ్ళి వారిని డబ్బులకోసం వేధించడం, బలవంతం చేయడంవంటి కార్యకలాపాలకు పాల్పడితే, పోలీసు శాఖ కఠినంగా వ్యవహారిస్తుందని హెచ్చరించడం జరిగింది. ఏది ఏమైన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్,ట్రాన్స్‌జెండర్ల కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడమేగాక, వారిని సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మంచి జీవితాన్ని గడపాలంటూ హితవు పలికడం, అలా కాకుండా అందుకు విరుద్దంగా,చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే, ట్రాన్స్‌జెండర్ల భరతం పడతామని హెచ్చరించిన ఘనత మొట్ట మొదటిసారిగా ప్రస్తుత నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌కే దక్కిందని నగర ప్రజలు పేర్కొంటున్నారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ట్రాన్స్‌జెండర్లమీద ఉక్కుపాదం మోపేందుకు నడుంబిగించినందుకు ప్రత్యేకంగా నగరవాసులు ఆయనకు ప్రశంసలజల్లులు కురిపిస్తున్నారు.

# మిస్ అయిన రెండేళ్ల 'హేమంత్' తల్లిదండ్రుల చెంతకు

## తప్పిపోయిన రెండేళ్ల బాబును గంటలో క్షేమంగా పట్టుకున్న బాలానగర్ పోలీసులు

కూకట్ పల్లి, మేజర్ న్యూస్:తప్పిపోయిన రెండేళ్ల బాలుడిని గంట వ్యవధిలోనే గుర్తించి, వాట్సాప్ గ్రూప్‌ల సహాయంతో తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. బాలానగర్ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి, సాంకేతికతను ఉపయోగించుకోవడంతో బాలుడు క్షేమంగా కుటుంబం చెంతకు చేరాడు.




**తప్పిపోయిన బాలుడు ..** బాలానగర్ గురుమూర్తి నగర్‌కు చెందిన మహేందర్ కుమారుడు రెండేళ్ల హేమంత్ స్థానిక పిల్లలతో కలిసి ఆడుకుంటూ అడ్రస్ తెలియక తప్పిపోయాడు. బాలుడు గిరీనగర్ ప్రధాన రహదారిపై దిక్కుతోచక తిరుగుతుండగా, స్థానికులు గమనించి అనుమానంతో వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు.

**పోలీసుల తక్షణ స్పందన:** సమాచారం అందుకున్న వెంటనే, పెట్రోలింగ్ కార్ పోలీసులు ఖదీర్, రత్నం ఘటనా స్థలానికి చేరుకుని బాలుడిని స్టేషన్‌కు తరలించారు. అనంతరం సీఐ నర్సింహ రాజుకు సమాచారం అందించారు. పోలీసులు బాలుడి తల్లిదండ్రులను గుర్తించేందుకు వెంటనే చర్యలు చేపట్టారు. మొదట గిరీనగర్ పరిసర ప్రాంతాల్లో బాలుడి ఫోటోను పంపి ఆరా తీసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో, పోలీసులు వ్యూహం మార్చి, బాలుడి ఫోటోను గిరీనగర్ పరిసర ప్రాంతాల వాట్సాప్ గ్రూప్‌లలో పోస్ట్ చేసి, వివరాలు తెలిస్తే తెలియజేయమని కోరారు.

**వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా గుర్తింపు..** తమ కుమారుడు కనిపించడం లేదని ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు, వాట్సాప్ ద్వారా ఈ సమాచారం తెలుసుకున్నారు. వారు హుటాహుటిన బాలానగర్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీసులు బాలుడిని పూర్తిగా ధ్రువీకరించుకున్న తర్వాత సంతోషంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడిని కేవలం గంట వ్యవధిలో సురక్షితంగా తమకు అప్పగించిన ఇన్స్పెక్టర్ నర్సింహ రాజు నేతృత్వంలోని పోలీసులకు హేమంత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో ఏ పాక్ ఏ న్యూ ఎరా పేరిట విజ్ఞాన ప్రదర్శన జరిగింది. ఈ వేడుకలకు అతిథులుగా బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్స్ కె. శ్రీకాంత్‌రెడ్డి, శ్రీమతి కె. రూపారెడ్డి, కె. కౌశిక్‌రెడ్డి బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్. కల్పవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విధ్యార్థినీ, విధ్యార్థులు వివిధ అంశాలకు సంబంధించిన నమూనాలకు ఈ ప్రదర్శనలో ప్రదర్శించి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు విధ్యార్థులలో సృజనాత్మకతను, విషయ పరిజ్ఞానాన్ని మేధాసంపత్తిని ఇనుమడింప చేస్తాయని తెలిపారు. అంతేకాకుండా నాగరికత మన జీవనాన్ని ఎలా మార్చాలో చెబుతుంది. సంస్కృతి మనం ఎలా జీవించాలో నేర్పిస్తుంది అన్నారు. ఈ విజ్ఞాన ప్రదర్శన ద్వారా కొత్త విజ్ఞానం తో సరికొత్త యుగానికి ఆహ్వానం పలుకుదాం అని పేర్కొన్నారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో తమ ప్రతిభాపాతవాలను చూపించిన విధ్యార్థులను ముఖ్య అతిధులు ప్రశంసించారు. వీరికి సహకరించిన విధ్యార్థుల తల్లిదండ్రులను, అడ్మిన్ బృందాన్ని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను వారు అభినందించారు.

### జిట్టా రాజశేఖర్‌రెడ్డికి సంజయ్‌కుమార్ శుభాకాంక్షలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి కార్యాలయంలో కలిసిన సంజయ్ శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలు అంద జేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మూడు సార్లు కార్పోరేటర్‌గా ప్రజలకు తన వంతు సేవలు అందించి, వనస్థలిపురం పరిసర ప్రాంతాల అభివృద్దిలో కీలక పాత్ర పోషించిన జిట్టా రాజశేఖర్‌రెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

### జిట్టా రాజశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు




వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃకృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు శనివారం వనస్థలిపురం మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డిని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డికి జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉండే జిట్టా రాజశేఖర్‌రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి కాలనీలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, కోశాధికారి కుష్ అగర్వాల్, కార్యవర్గ సభ్యుడు సిద్దార్ద్ పొల్కం, లోకేష్ పాల్గొన్నారు.

# బీసీల బతుకులతో రేవంత్ ఫుట్‌బాల్ ఆడుతుండు



- బీసీలను ముంచడమే అన్ని పార్టీల సిద్ధాంతమా
- 8 నెలలుగా కేంద్రంలోని బీసీ బిల్లుకు మోక్షం లేదు
- పార్టీపరంగా ఎన్ని సీట్లు ఇచ్చిందో కాంగ్రెస్ చెప్పాలి
- కెసిఆర్ ఫామ్ హౌస్ దాటి బయటకు రావాలి
- బీసీలను అవహేళన చేస్తున్న అగ్రకుల పార్టీలు
- ఏడాదికి రూ. 20వేల కోట్ల సబ్ ప్లాన్ ఎక్కడ
- బిజెపి మొదటి నుంచి బీసీల వ్యతిరేకి
- ప్రస్తుత పార్లమెంట్లో బిల్లు పెట్టుకుంటే ఉద్యమిస్తాం
- రాహుల్ గాంధీని తెలంగాణలో బైకాట్ చేయాలి
- బీసీ ఫ్రంట్ చైర్మన్ బాలరాజ్ గౌడ్, ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండేళ్లుగా బీసీలతో ఫుట్బాల్ ఆడుతున్నాడని బిసి పొలిటికల్ ఫ్రంట్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ పొలిటికల్ ఫోరం, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. బీసీ పొలిటికల్ ఫోరం వైస్ చైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్  అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ చిరంజీవులు ముఖ్యఅతిథిగా హాజరై బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ మోసపూరితంగా, బిజెపి కుట్రపూరితంగా, బిఆర్ఎస్ దగా కోరు తనంతో బీసీలను వంచించారని ఆవేదన చెందారు. బీసీలను ముంచడమే అన్ని పార్టీల సిద్ధాంతంగా మారిందని చెప్పారు. 8 నెలలుగా కేంద్రంలో ఉన్న బీసీ బిల్లుకు అతిగతి లేదన్నారు. 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ, పార్టీ పరంగా ఎన్ని ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరు నెలల్లో ఇస్తామన్న రిజర్వేషన్లు రెండు ఏళ్లు గడిచాయని అన్నారు. బిసీల మీద కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని చెప్పారు. బీసీలకు సబ్ ప్లాన్ పేరిట ఏటా రూ. 20 వేల కోట్లు ఇస్తామని , ఇప్పటివరకు రూ .4వేల కోట్లు కూడా ఇవ్వలేదని అన్నారు. చిత్తశుద్ధితో చట్టబద్ధ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. మిగిలిన ఐదు రోజుల పార్లమెంటు సమావేశాల్లో రాహుల్ గాంధీ బీసీ బిల్లు పై మాట్లాడాలని సూచించారు. బీసీల బతుకులతో ముఖ్యమంత్రి ఫుట్బాల్ ఆడుతున్నట్లుగా చెప్పారు. బిఆర్ఎస్ అధినేత ఫామ్ హౌస్ వదిలి బయటికి వచ్చి ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. బిజెపి రిజర్వేషన్ల బిల్లును తొక్కి పట్టి బీసీల పట్ల నయవంచనకు కారణం అవుతుందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్తోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించాలన్నారు. అందాల పోటీలు, రైసింగ్ గ్లోబల్ సమ్మిట్, ఫుట్బాల్ ఆటలతో రేవంత్ బీసీ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ ను తెలంగాణలో బైకాట్ చేయాలని పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలులంతా ఐక్యమై 50% పైగా సర్పంచ్ పదవులను కైవసం చేసుకున్నారని అన్నారు. నల్లగొండ పీసీసీ అధ్యక్షుడు కైలాస్ పైన జరిగిన అగ్రకులాల దుశ్చర్యను  ఖండిస్తున్నామని అన్నారు. ఈశ్వర చారిల ఆత్మాహుతికి పాల్పడుద్దని ,ఐక్యంగా కొట్లాడి రిజర్వేషన్లు సాధించుకుందామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్లు ఐలి వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, ఎలుకట్టే విజయ్ కుమార్ గౌడ్, బైరు శేఖర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు చామకూరి రాజు, బీసీ జన సైన్యం అధ్యక్షుడు సింగం నగేష్ గౌడ్, అవ్వరు వేణు, కెవి గౌడ్, దామోదర్ గౌడ్, గోళిగిరి నాగభూషణం, అనుమాస సుధాకర్, చెన్న శ్రీకాంత్ నేత, లింగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సీటస్ ఆటోమోటివ్స్ లగ్జరీ కార్ ఇంటీరియర్ స్టూడియో ప్రారంభం...

## ముఖ్య అతిధిగా నటుడు అక్కినేని నాగ చైతన్య



సోమాజిగూడ/మేజర్ న్యూస్:సోమాజిగూడ/మేజర్ న్యూస్: బ్యాబ్ లెదర్ గ్రూప్‌కు చెందిన ప్రీమియం ఆటోమోటివ్ ఇంటీరియర్ కస్టమైజేషన్ బ్రాండ్ సీటస్ ఆటోమోటివ్స్ తన రెండవ లగ్జరీ కార్ ఇంటీరియర్ స్టూడియోను హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభించింది. ఈ స్టూడియో ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగ చైతన్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచారు.

ఆశ్వత్ సురేష్ స్థాపించిన సీటస్ ఆటోమోటివ్స్, ఇంజినీర్డ్ కంఫర్ట్, నాణ్యమైన కారిగిరి మరియు ప్రపంచ స్థాయి ప్రీమియం మెటీరియల్స్‌తో అంతర్జాతీయ ప్రమాణాల కార్ ఇంటీరియర్లను భారతీయ వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. నాలుగు దశాబ్దాలకు పైగా లెదర్ తయారీలో అనుభవం కలిగిన బ్యాబ్ లెదర్ గ్రూప్ వారసత్వంతో ఈ బ్రాండ్ ముందుకు సాగుతోందన్నారు..చెన్నై నంగంబాక్కంలో ఫ్లాగ్‌షిప్ స్టూడియో విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా హైదరాబాద్‌లోని ఇర్రం మంజిల్ కాలనీ, నార్త్ ఈస్ట్ బిల్డింగ్లో ఈ కొత్త స్టూడియోను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇందులో అడ్వాన్స్‌డ్ సీటింగ్ సిస్టమ్స్, ఆల్కాంటారా, ఇంటీరియర్లు, స్టీరింగ్ వీల్ కన్వర్షన్స్, డాష్‌బోర్డ్ అప్హోల్స్టరీ, స్టార్ లైటింగ్ మరియు ప్రీమియం లెదర్ అప్‌గ్రేడ్స్ వంటి ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

సీటస్ ఆటోమోటివ్స్, ఫెరారీ, లాంబోర్గిని, పోర్షే వంటి ప్రపంచ ప్రసిద్ధ బ్రాండ్లు వినియోగించే ఆల్కాంటారా కు భారత్‌లో అధికారిక డిస్ట్రిబ్యూటర్‌గా సేవలందిస్తోంది. అలాగే, రష్యాకు చెందిన మార్టినోవ్ బ్రదర్స్ సీట్స్ తో ఉన్న అంతర్జాతీయ సాంకేతిక భాగస్వామ్యం ద్వారా యూరోపియన్-గ్రేడ్ సీట్ మెకానిజమ్స్‌ను భారత మార్కెట్‌కు తీసుకువస్తోందని నిర్వహకులు పేర్కొన్నారు. హైదరాబాద్ స్టూడియో ప్రారంభం సీటస్ ఆటోమోటివ్స్ ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలిచి, భారతదేశంలో ఆటోమోటివ్ లగ్జరీ ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ముందడుగు వేసిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# భగత్ సింగ్ నగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో ఆదివారం వివిధ అభివృద్ధి పనులను  కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. 25 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనం గా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆయన  ప్రారంభించారు. మరో 4 లక్షల రూపాయలతో బోర్ వెల్ పనులను మొదలు పెట్టాలని ఆయన, అధికారులకు,కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, బస్తీ నుండి కాలనీ స్థాయికి తీసుకు వచ్చానని చెప్పారు. దాదాపు 75 లక్షల రూపాయలతో కల్వర్టు, బస్తీ దావాఖాన, పార్క్, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వాటర్ వర్క్స్ వాలవ్స్ (%ఋుశ్రీజవం%) తదితర అభివృద్ధి పను లు పూర్తి చేయడమే కాకుండా భూముల రెగ్యులరైజ్ కోసం ఎమ్మార్వో ను సైతం తీసు కువచ్చి మీటింగ్ పెట్టించిన సంగతి గుర్తు చేశారు. అనేక చోట్ల స్ట్రీట్ లైట్ పోల్స్ మరియు కరోనా టైంలో ఫాగింగ్ శానిటైజేషన్ చేపట్టామని తెలిపారు.



### కోట్లాది రూపాయలు ప్రజాధనం దుబారాతో

# మెస్సీని తీసుకురావడం సమంజసమా..?



**మహేష్ గౌడ్, మౌలాలి బీఆర్ఎస్ నేత**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కోట్లాది రూపాయలు ప్రజాధనం దుబారా చేసి హైదరాబాద్‌కు మెస్సీ తీసుకుని వచ్చి ప్రచారం చేసుకోవడం సీఎం రేవంత్ రెడ్డికి అవసరమా..? అని బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్ ప్రశ్నించారు. కోట్లు ఖర్చు చేసి ఒక్క మ్యాచ్ కోసం ఫుట్‌బాల్ ఆడించడం వల్ల రాష్ట్ర ప్రజలకు, యువతకు వచ్చిన లాభం ఏమిటి  సారూ..? అని అడిగాడు. ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డికి నిజంగా తెలంగాణ యువత క్రీడల్లో రాణించాలనే ఆలోచన ఉంటే, ఒకసారి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న స్పోర్ట్స్ స్కూల్స్, స్పోర్ట్స్ హాస్టళ్లను సందర్శించండి. అక్కడ క్రీడా విద్యార్థులు ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితులు మీకే అర్థమవుతాయన్నారు. వీటిల్లో సరైన వస తులు లేవు, స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్ అందు బాటులో లేదు. ప్రతిభ ఉన్నా అవకాశాలు లేక ఎంతోమంది క్రీడాకారులు నిరాశలో ఉన్నారు. హాస్టళ్లలో సరైన భోజనం లేదు, తాగునీరు లేదు, రోజూ స్నానం చేయడానికి కూడా నీరు అందని దుర్భర పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కోట్లాది ప్రజాధనాన్ని ఖర్చు చేసి మెస్సీని తీసుకురావడం ఎంతవరకు సమంజసం?

ఆ డబ్బును స్పోర్ట్స్ స్కూల్ హాస్టళ్ల అభివృ ద్ధికి, విద్యార్థులకు ఆధునిక క్రీడా సదుపా యాలు కల్పించడానికి ఖర్చు చేసి ఉంటే, మీరు నిజంగా యువత గుండెల్లో గొప్ప నాయకుడిగా నిలిచేవారని తన అభిప్రాయా న్ని వ్యక్తం చేశారు. ప్రచార ఆర్భాటం కంటే, పునాది బలపడే నిర్ణయాలు అవసరమని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అంటే డబ్బులు లేవని చేతులు ఎత్తివేసే కాంగ్రెస్ సర్కార్, ఇకనైనా ఆరు గ్యారెంటీ హామీలను మీ మాటల గారడితో మభ్యపెట్ట కుండా, ఎన్నికల హామీలన్నీ ఆచరణలో అమలు చేసి ఆ సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి దక్కేలా ప్రజాధనం వినియోగిస్తే బాగుంటుందని సూచించారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరైన  నిర్ణయా లతో, ఆలోచనలతో తెలంగాణ రాష్ట్రం సమగ్రాభివృద్ధికి పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేయాలని మహేష్ గౌడ్ హితవు పలికారు.

## పసందైన వంటకాల లిశుద్ధ్ విలాస్‌లి ప్యూర్ వెజ్ రెస్టారెంటును ప్రారంభించిన యువ కథానాయకుడు శ్రీ విష్ణు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: - భాగ్యనగర భోజన ప్రియులకు పసందైన వంటకాలను అందిం చేందుకు సరికొత్త రెస్టారెంట్ అందు బాటు లోనికి వచ్చింది. మల్కాజ్గిరి లో నూతనంగా ఏర్పాటు చేసిన శుద్ధ్ విలాస్ - ప్యూర్ వెజిటేరియన్ రెస్టారెంట్‌ను యువ కథానాయకుడు శ్రీ విష్ణు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు తో పాటు.... నిర్వాహకులు శశికాంత్ శ్రీరామ్, ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల, కోన వెంకట్, మల్కాజ్‌గిరి బ్రాంచ్ భాగస్వాములు రాజీవ్, రాజా శేఖర్, హుస్సేన్, వెంకట్ మార్తాండ్ పాల్గొన్నారు.నేటి ఆధునిక జీవనశైలికి తగిన విధంగా వంటకాలు అందించడం అభినందనీయమని సినీ కథానాయకుడు శ్రీ విష్ణు అన్నారు. నగరంలో ప్యూర్ వెజిటేరియన్ రెస్టారెంట్లు చాలా అరుదుగా ఉన్నాయని... మంచి రుచికరమైన శాఖాహార వంటకాలను అందించేందుకు రెస్టారెంట్ ను అందుబాటులోనికి తీసుకురావడం చాలా ఆనందంగా ఉందన్నారు.  హైదరాబాద్ బోజన ప్రియులకు వైవిధ్యమైన రుచుల ద్వారా మనోహరన్ని అందిస్తోంది. ప్రజలు ఎంతో ఇష్టంగా ఆస్వాదించే శాకాహారంతో విభిన్న రుచులతో బెస్ట్ క్వాలిటీ అండ్ క్వాంటిటీ తో అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. మా సంస్థ లో పనిచేస్తున ఉద్యోగులకు ఉపాధి కల్పన పెంచుతూ మంచి రుచి, నాణ్యమైన వంటకాలు ప్రజలు ఎపుడూ అందిస్తూ అని మరిన్ని శాఖలు పెట్టి ఇలాగే ముందుకు సాగుతాం అని కూడా తెలిపారు.

## బిజెపి శ్రేణుల హెల్త్ క్యాంపుకు విశేష స్పందన ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ బిజెపి నేతలు విటల్ వాడి బస్తి, మేల్కోటి పార్కులో ఉచిత హెల్త్ చెకప్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. కిమ్స్ - సన్ షైన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచితంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు బిజెపి నేతలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ.. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని  సూచించారు. ప్రజలు ఉచిత హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకొని ఎప్పటికప్పుడు తమ ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి అనూహ్యస్పందన రావడం తమకు ఆనందంగా ఉందని బిజెపి శ్రేణులు పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆంప్యూటేషన్ (కాళ్ల తొలగింపు)!




- మధుమేహం కారణంగా కాళ్లలో పుళ్లు, ఆపై ఆంపిటేషన్స్
- పలు విభాగాల వైద్యుల సమన్వయంతో ఈ చికిత్సలు,
- కిమ్స్ ఆస్పత్రిలో నిర్వహించిన సదస్సులో వైద్యనిపుణుల వెల్లడి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మన దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో మధుమేహ బాధితులు ఎక్కువగా ఉన్నారని, వీరికి కాళ్లలో పుళ్లు పడినా నొప్పి తెలియకపోవడంతో అవి తీవ్రమై.. చివరకు కాళ్లు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వైద్య నిపుణులు తెలిపారు. ప్రతి నలుగురు మధుమేహ బాధితుల్లో ఒకరికి ఈ తరహా సమస్య వస్తోందన్నారు. ముందుగా గుర్తించగలిగితే వాస్క్యులర్ చికిత్సలతో కాళ్లను కాపాడుకునే అవకాశం ఉంటుందని కిమ్స్ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జన్ డాక్టర్ వెంకటేష్ బొల్లినేని తెలిపారు. అన్ని విభాగాలకు చెందిన వైద్యుల సమన్వయంతో మధుమేహ బాధితుల కాళ్లను తొలగించాల్సిన అవసరం లేకుండా కాపాడుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ అంశంపై ఆస్పత్రి ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన కంటిన్యువస్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ) సదస్సులో ఆయన ప్రధాన వక్తగా మాట్లాడారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన సుమారు 200 మంది వైద్యులు ఇందులో పాల్గొన్నారు. వీరిలో ప్రధానంగా వాస్క్యులర్ సర్జన్లు, ప్లాస్టిక్ సర్జన్లు, పోడియాట్రిస్టులు (పాదాల నిపుణులు), జనరల్ సర్జన్లు, ఎండోక్రినాలజిస్టులు, ఇంటర్నల్ మెడిసిన్ నిపుణులు, ఇన్ఫెక్షువస్ డిసీజ్ స్పెషలిస్టులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ బొల్లినేని బృందం మాట్లాడుతూ, “చికిత్సా పద్ధతిని ప్రామాణీకరించడం ద్వారా మధుమేహ బాధితులలో కాళ్ల తొలగింపును నివారించడం, తగ్గించడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యం. ఇందుకోసం ముప్పును ముందుగా గుర్తించడం, వాస్క్యులర్ చికిత్సలు చేయడం, ఇన్ఫెక్షన్లను నియంత్రించడం, గాయాలు, మృదు కణజాలాలకు చికిత్సలు అందించడం, దీర్ఘకాలం పాటు పాదాల సంరక్షణ ఎలా చేసుకోవాలో మధుమేహ బాధితులకు చెప్పడం లాంటివి చాలా ముఖ్యం. దేశంలో ఇతర ప్రాంతాల కంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో మధుమేహం చాలా ఎక్కువమందికి ఉంటోంది. దానివల్ల కాళ్ల తొలగింపు ముప్పు కూడా ఇక్కడే ఎక్కువగా కనిపిస్తోంది. మధుమేహం ఉన్న ప్రతి నలుగురిలో తమ జీవితకాలంలో ఎప్పుడో ఒకసారి ఒకరికి కాళ్లలో పుళ్లు ఏర్పడతాయి. అయితే, వారికి స్పర్శ అంతగా తెలియకపోవడంతో ఆ విషయాన్ని గుర్తించరు. దీనివల్ల పుళ్లు ఉన్న ప్రతి ముగ్గురిలో ఒకరికి కాళ్లు తొలగించాల్సి వస్తోంది. అందువల్ల కేవలం మధుమేహ నియంత్రణకే వైద్యులు పరిమితం కాకుండా.. సమగ్ర చికిత్సలు చేయాల్సిన అవసరం ఉంది. అత్యాధునిక ఊండ్ కేర్ విధానాలు పాటించాలి. అలాగే ఇన్ఫెఫెక్షన్లను నియంత్రించాలి. మధుమేహ బాధితుల కాళ్లను కాపాడడంతో వాస్కులర్ సర్జరీ, ఎండోక్రైనాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, ఆర్థోపెడిక్స్ విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. గతం కంటే ఇప్పుడు ఎండోవాస్క్యులర్ విధానాలు, ఆధునిక రీకన్‌స్ట్రక్టివ్ టెక్నిక్‌లు, డెర్మల్ సబ్‌స్టిట్యూట్లు రావడంతో చికిత్స ఫలితాలు మెరుగుపడుతున్నాయి. చాలా కేసుల్లో చివరి దశకు చేరుకున్న తర్వాతే రోగులు వైద్యులను సంప్రదించడం పెద్ద సవాలుగా మారుతోంది” అని తెలిపారు. ప్లాస్టిక్ సర్జన్ డా. శరత్ చంద్రరెడ్డి ఆయన బృందం మాట్లాడుతూ మధుమేహం ఉన్నవారు కాళ్ల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని, చిన్న గాయం కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని పలువురు ఇతర వైద్య నిపుణులు సూచించారు. ముందస్తు స్క్రీనింగ్, సరైన అవగాహనతో చాలావరకు కాళ్ల తొలగింపులను నివారించవచ్చని వారు స్పష్టం చేశారు. ఇలాంటి సీఎంఈ కార్యక్రమాల ద్వారా వైద్యుల్లో అవగాహనను పెంచుతూ, రోగులకు మెరుగైన చికిత్స అందించడానికి కిమ్స్ ఆస్పత్రి కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు.

## ఎస్‌పిఎస్ హై స్కూల్‌లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**‘సంకల్ప్ 2025’లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, విద్యార్థుల ఉత్సాహం వెల్లువెత్తింది**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కొంపల్లి లోని ఎస్‌పిఎస్ హై స్కూల్లో సిల్వర్ జూబ్లీ సందర్భంగా వార్షికోత్సవం ‘సంకల్ప్ 2025’ ను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల కట్టుబాటును స్పష్టంగా చాటింది. పాఠశాల ప్రాంగణం క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ మరియు యువత ఉత్సాహంతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. వేడుకలు నాలుగు హౌస్‌ల విద్యార్థుల అద్భుతమైన మార్చ్‌పాస్ట్‌తో ప్రారంభమయ్యాయి. అనంతరం సంప్రదాయ దీప ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు వైస్ ప్రెసిడెంట్ %ఽ% డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సాయిలేష్ సంపతి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి దీపిక సంపతి, హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి వై. శారద హాజరై కార్యక్రమానికి విశిష్టత చేకూర్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిలేష్ సంపతి మాట్లాడుతూ, “‘సంకల్ప్’ అంటే దృఢ సంకల్పం. ఈ రోజు మా విద్యార్థులు తమ ఉత్సాహభరితమైన పాల్గొనడంవల్ల ఆ సంకల్పాన్ని సాకారం చేశారు. క్రమశిక్షణ, విలువలు మరియు మానవ ఉత్తమతను పెంపొందిస్తూ ఎస్‌పిఎస్ హై స్కూల్ యువ మనసులకు నిరంతరం ప్రేరణనిస్తోంది” అని తెలిపారు. అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి దీపిక సంపతి మాట్లాడుతూ, “సంకల్ప్ 2025 మా లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. క్రీడలు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, సహనశక్తిని పెంపొందిస్తాయి ౹ ఇవి జీవితాంతం విజయానికి అవసరమైన లక్షణాలు” అని అన్నారు.

## స్వచ్ఛభారత్ పురస్కారం అందుకున్న సతీష్ చంద్ర గౌడ్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య కార్మికునిగా సేవలందిస్తున్న హిమాయత్ నగర్ డివిజన్ ఎస్ఎఫ్ఏ సతీష్ చంద్ర గౌడ్ కు రవీంద్రభారతిలో ఎస్ ఏస్ డివోషనల్ గ్రూప్ సంస్థ స్వచ్ఛభారత్ పురస్కారాన్ని అందజేశారు. వీరు గత కొన్ని దశాబ్దాలుగా నగరపురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు , వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న పురపాలక కార్మికులను గుర్తించి అవార్డులను అందజేస్తున్నారు. ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్ సంస్థ అధినేత డాక్టర్ శివ నరసింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ దైవజ్ఞ శర్మ , ఇతర ముఖ్య అతిధుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నట్టు ఎస్ ఎఫ్ ఏ సతీష్ చంద్ర గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పురపాలక సంఘంలో సేవలు చేస్తున్న మమ్ములను గుర్తించి పురస్కారాన్ని అందించినందుకు డాక్టర్ శివ నరసింహకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### జనవరి 10 న హైదరాబాద్‌లో నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం 2025




హైదరాబాద్, మేజర్ న్యూస్: నిరి9 అంత ర్జాతీయ చలనచిత్రోత్సవం తమ మూడవ ఎడిషన్‌తో హైదరాబాద్‌కు తిరిగి రానుంది. ఈ చిత్రోత్సవం జనవరి 10 , 11, 2026 తేదీలలో హైదరాబాద్‌లో జరుగనుంది. ఈశాన్య రాష్ట్రాలు , తెలంగాణ మధ్య సాంస్కృతిక సమ్మేళనంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా ఇది నిలవనుంది. తెలంగాణ గవర్నర్ కార్యాలయం, తెలంగాణ సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహించబడుతున్న ఈ చిత్రోత్సవం, ఈశాన్య రాష్ట్రాలతో కళాత్మక, సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవడంలో రాష్ట్రానికి పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తుందని నిరి 9 ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మోని దేవి ఖౌండ్ తెలిపారు. ఈ సంవత్సరం, ఈ ఉత్సవానికి వివిధ విభాగాలలో 176 చిత్రాలు తమ ఎంట్రీలు పంపించాయని, వీటిలో 40 ఫీచర్ ఫిల్మ్‌లు, 65 షార్ట్ ఫిల్మ్‌లు, 56 లఘు చిత్రాలు,15 డాక్యుమెంటరీలు ఉన్నాయన్నారు. జాతీయ, ప్రపంచ చలనచిత్ర రంగంలో ఈ చిత్రోత్సవంకు పెరుగుతున్న ఆదరణను చాటి చెబుతోందని, ఎంపికైన చిత్రాల నుండి టాప్ 19 చిత్రాలు హైదరాబాద్‌లో జరిగే చివరి రౌండ్‌లో ప్రదర్శించబడతాయన్నారు. (వీటిలో ఫీచర్ ఫిల్మ్ 6, షార్ట్ ఫిల్మ్ 5, లఘు చిత్రం 5, డాక్యుమెంటరీ 3 ఉన్నాయి). ఆల్ అస్సాం సినీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్, ‘గముస’ అనే స్వచ్ఛంద సంస్థ ఈ కార్యక్రమ నిర్వహణలో నిరి9కి సహకరిస్తున్నాయని, తెలంగాణ ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం కేవలం ఒక ఫెస్టివల్ మాత్రమే కాదుబీ ఇది కథలు, సంస్కృతులు, అనుబంధాల ఉద్యమం అన్నారు. హైదరాబాద్‌లో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం అనేది సినిమా ద్వారా భారతదేశపు ఈశాన్య ప్రాంతాన్ని, తెలంగాణను దగ్గర చేయడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని చెప్పారు. నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం 2025కి సాంస్కృతిక శోభను జోడిస్తూ అంతర్జాతీయ కళాకారిణి కార్లిటా మౌహిని, దిగ్గజ సంగీతకారుడు లౌ మజావ్, మోనిషా బోర్డోలోయ్ ప్రదర్శనలు ఉంటాయని, అలాగే ఈ కార్యక్రమంలో అస్సామీ, తెలంగాణ జానపద, సాంప్రదాయ నృత్యాలు, సంగీతం కూడా ప్రదర్శించబడతాయని తెలిపారు.

# మల్కాజిగిరిలో అన్ని డివిజన్‌లలో కాంగ్రెస్ జెండా ఎగర వేద్దాం : లక్ష్మీకాంత్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీలో డివిజన్ ల పునర్విభజన లో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో 16 డివిజన్ లలో కాంగ్రెస్ జెండా ఎగర వేద్దాం...ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, మల్కాజిగిరిలో కాంగ్రెస్ దే ఘన విజయమని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఆదివారం ఆనంద్ బాగ్ లోని తన క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ డివిజన్ల బైఫర్ కేషన్ పై కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మల్కాజ్గిరి నియోజకవర్గంలో 9 డివిజన్ల ఉండగా, పునర్విభజన లో 16 కావడంతో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతోందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ లో ఉన్న బోర్డర్స్ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జితేంద్రనాథ్, ప్రేమ్ కుమార్, ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని, సీనియర్ నాయకులు చంద్రశేఖర్,పిట్టల శ్రీనివాస్, బీ కే శ్రీనివాస్, గుండా నిరంజన్, సతీష్ కుమార్, వివిధ డివిజన్ ల అధ్యక్షులు పోతుల వినోద్ యా దవ్,నోరి సత్యమూర్తి,జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, సయ్యద్ యూసుఫ్,పిట్టల నాగరాజు, ఫరూక్, మైముదా బేగంతదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య పరీక్షల కోసం మొబైల్ హెల్త్ బస్ ప్రారంభం

**ఈ మొబైల్ బస్సు ద్వారా ఉచితంగా బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌ల పరీక్షలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వైద్యులు బాధ్యతాయుత పౌరులుగా సమిష్టిగా ఏర్పడిన డీఈఈపీ ట్రస్ట్ తన 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య పరీక్షల కోసం మొబైల్ హెల్త్ బస్‌ను హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభించింది. పిల్లలు, యువత, ఉపాధ్యాయులు, వాలంటీర్లు, భాగస్వాములు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మెబైల్ హెల్త్ బస్‌ను ఆవిష్కరించినట్లు డీఈఈపీ ట్రస్టీ స్థాపకులు ట్రస్టీ డా. మధు వాసేపల్లి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందని ప్రాంతాలకు నేరుగా ముందస్తు వైద్య సేవలు అందించేందుకు డీఈఈపీ మొబైల్ హెల్త్ స్క్రీనింగ్ బస్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ మొబైల్ యూనిట్ ద్వారా ఉచితంగా బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు, సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు, ప్రాథమిక డయాగ్నస్టిక్స్, అవసరమైన ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. దీని ద్వారా వ్యాధులను తొలిదశలోనే గుర్తించి, చివరి దశ చికిత్సల వల్ల వచ్చే ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చు. దూర ప్రాంతాలు మరియు వనరుల కొరత ఉన్న ప్రాంతాలకు చేరుకుని, వేలాది మహిళలు ,కుటుంబాలకు ఇది లాభం చేకూర్చనుంది. వినియోగదారులకు అనుకూలమైన డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రజలు తమకు అవసరమైన సమాచారం పొందే సదుపాయాన్ని కూడా కల్పించారు. తద్వారా సుమారు 50 లక్షల మందికి పైగా మేలు చేకూరనుందని వారన్నారు. ఈ సందర్భంగా డీఈఈపీ ఆన్ వీల్స్ (మొబైల్ హెల్త్), ఫిజియోథెరపీ సెంటర్ ద్వారా అందే సేవలను ప్రభుత్వ పాఠశాలలు , చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్ లో అమలు చేస్తున్న విద్యా సహాయక కార్యక్రమాలను ప్రదర్శించారు. కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్, శ్రీ విద్య కేంద్రంకు చెందిన బధిరుల, ప్రత్యేక పిల్లలు తయారు చేసిన ఉత్పత్తులను కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్వాతి మోహంతి (ట్రస్టీ), ప్రియ అయ్యంగార్ (లీగల్ అడ్వైజర్), డా. ఆర్య యశశ్రీ (వాలంటీర్), ఫణీంద్ర (మేనేజర్ కమ్యూనికేషన్స్) తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వైభవంతో ముగిసిన శ్రీ రాధా గోవింద రథయాత్ర

## హరే కృష్ణ మూమెంట్, హైదరాబాద్ రథయాత్రలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వేలాది మంది భక్తులు నార్సింగి - కోకాపేట








హైదరాబాద్, మేజర్ న్యూస్: హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన భవ్యమైన 4వ వార్షిక శ్రీ రాధా గోవింద రథయాత్ర శనివారం కోకాపేటలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగింది. ఈ మేరకు వేలాది మంది భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో, సంస్కృతి, సాంప్రదాయాలతో రథయాత్రను మహోత్సవంలా జరుపుకున్నారు.

ఈ మేరకు రథంపై సుందరంగా అలంకరించబడిన శ్రీ శ్రీ రాధా గోవిందుల సుందరమైన విగ్రహాలు దివ్య రూపంలో విరాజిల్లగా, భక్తులు అపారమైన ఉత్సాహంతో రథాన్ని ముందుకు లాగారు. రథయాత్ర మార్గంలో భక్తులు సంకీర్తనలు, భజనలతో మార్మోగించారు. ఈ క్రమంలోనే భక్తులకు ప్రసాదం పంపిణీ, ఆధ్యాత్మిక సేవలతో కోకాపేట ప్రాంతం అంతా శోభాయామానంగా మారిపోయింది.శ్రీ కృష్ణ గోసేవ మండల గోశాలలో ప్రారంభమైన రథయాత్ర, గండిపేట మెయిన్ రోడ్ 'వై' జంక్షన్ నుంచి కోకాపేట 'ఎక్స్' రోడ్, అల్లు స్టూడియోస్, 7 హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ, రాజపుష్ప ఆత్రియా, గోల్డెన్ మైల్ రోడ్ మీదుగా హరేకృష్ణ హెరిటేజ్ టవర్ ప్రాజెక్టు స్థలానికి చేరుకుంది. మార్గమధ్యంలోని నివాసులు రథంపై పూలు చల్లుతూ, ప్రార్థనలు చేస్తూ దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజా %–% అర్చనల కోసం ఏర్పాటైన ఆధ్యాత్మిక స్టాళ్ల వద్ద భక్తులు కొబ్బరికాయలు, పూలు, పండ్లు మొదలైన నైవేద్యాలు సమర్పించారు. ప్రకాశవంతమైన దీపాలతో, పూలతో రమణీయంగా అలంకరించబడిన రథం, ఆధునిక భద్రతా సౌకర్యాలైన ు ఎయిర్ బ్రేక్స్, స్టీరింగ్ వ్యవస్థ, కానోపీ అడ్జస్ట్మెంట్ సిస్టమ్ తదితరాలతో సిద్ధం చేయబడింది. సుమారు 500 మందికిపైగా భక్తులు రథాన్ని సమిష్టిగా లాగుతూ భక్తిని, ఐక్యతను ప్రదర్శించారు. వాలంటీర్లు, అనౌన్స్‌మెంట్ టీమ్‌లు, భద్రతా బృందాలు సమన్వయంగా సేవలు అందించి దైవ సేవలో తరించారు.

కార్యక్రమాల్లో తొలుత ప్రథమ పూజ, ప్రథమ ఆరతిని నిర్వహించి అనంతరం అతిథుల చేతుల మీదుగా ఏర్పాటు చేసిన రథయాత్ర మార్గం పరిశుద్ధ కార్యక్రమం నిర్వహణతో ప్రారంభమయ్యాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా గౌరవనీయులైన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ నగేశ్ భీమపాక గారు హాజరయ్యారు.

శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ (ఎంటెక్, ఐఐటీ%–%మద్రాస్), అధ్యక్షులు ు హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ %ఽ% ప్రాంతీయ అధ్యక్షులు ు అక్షయపాత్ర ఫౌండేషన్ (తెలంగాణ %ఽ% ఆంధ్రప్రదేశ్) ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

రథయాత్రలో భాగంగా భక్తులు హరిదాసుల భజన%–%కీర్తనలు ఆలపిస్తూ, వేదసాహిత్య పుస్తకాలను పంపిణీ చేశారు. పిల్లల వేషధారణ నాటికలు, బేసిల్ ఉడ్స్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, రంగు రంగుల రంగోలీలు, కోలాటం నృత్యాలతో రథయాత్ర మరింత ఆకర్షణీయంగా మారింది. దాదాపుగా 20,000 మందికిపైగా భక్తులకు దొన్న ప్రసాదం పంపిణీ చేయబడింది. సాయంత్రం నిర్వహించిన వైవిధ్యభరితమైన పటాకుల ప్రదర్శన ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వెలుగులతో నింపింది.హరేకృష్ణ హెరిటేజ్ టవర్ స్థలంలో కార్యక్రమం ముగింపు సందర్భంగా శ్రీమాన్ సత్య గౌర చంద్ర దాస ప్రభూజీ ప్రవచనం మరియు మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు విందు ప్రసాదం అందించారు.తన ప్రవచనంలో ప్రభూజీ, రథయాత్ర యొక్క చారిత్రక గురించి, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, శ్రీ చైతన్య మహాప్రభువు సంకీర్తన ఉద్యమం మరియు విశ్వగురు శ్రీల ప్రభుపాదుల ప్రపంచ వ్యాప్త కృష్ణభక్తి ప్రచార యజ్ఞంతో అనుసంధానిస్తూ వివరించారు.విశ్వగురు శ్రీల ప్రభుపాదుల బోధనల ప్రకారం "రథయాత్రలో పాల్గొనడం అంటే భగవంతుడైన శ్రీకృష్ణునితో నేరుగా సత్సంగం కావడమే. రథంపై విరాజిల్లుతున్న శ్రీకృష్ణుడిని దర్శించేవారెవ్వరైనా, రథానికి అంగుళం సేవ చేసినా లేదా కీర్తనలో పాల్గొన్నా, అపారమైన ఆధ్యాత్మిక లాభాన్ని పొందుతారు. దైవంతో భాగస్వామ్యం ప్రతి జీవుడికి విమోచనాన్ని ప్రసాదిస్తుంది. రథయాత్ర అనేది దైవికోత్సవం. ఇందులో భగవంతుడే స్వయంగా బయటకు వచ్చి అందరిని ఆశీర్వదిస్తాడు. మన ఇంట్లోకీ, హృదయంలోకీ ప్రవేశించి మన కష్టాలను తొలగించి, మన చైతన్యాన్ని ఉన్నత స్థితికి చేర్చే ఉత్సవమే ఈ రథయాత్ర అని ప్రభూజీ గుర్తు చేశారు". ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన విశిష్ట అతిథులు, భక్తులు, వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు ప్రభూజీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రథయాత్ర వంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సమాజంలో శాంతి, ఐక్యత, ఆధ్యాత్మిక అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని హరేకృష్ణ మూమెంట్ సంస్థ పునరుద్ఘా టించింది.భక్తుల సౌకర్యార్థం ఉత్తమమైన ఏర్పాట్లు చేయడం ద్వారా రథయాత్రను మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిగా తీర్చిదిద్దడం జరిగింది.

## భారత ఆరోగ్య రంగంలో కొత్త మార్గం చూపుతున్న 'మిస్టర్ యోదా'




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ విధానంలో మౌలిక మార్పుకు దారితీసే దిశగా 'నివారణకు ప్రాధాన్యం' అనే భావన బలపడుతోంది. ఈ క్రమంలో యోదా డయాగ్నోస్టిక్స్ గ్రూప్‌లో భాగంగా అక్టోబర్‌లో ప్రారంభమైన నూతన డైరెక్ట్–టు–కన్స్యూమర్ (డీటూసీ) ప్లాట్‌ఫార్మ్ 'మిస్టర్ యోదా' ప్రతి ఇంటికీ నిరోధక ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. రొటీన్ పాథాలజీ పరీక్షలు, నిరోధక ఆరోగ్య ప్యాకేజీలు, ఎంపిక చేసిన కేంద్రాల్లో రేడియాలజీ సేవలను అందిస్తున్న ఈ సంస్థ ఇప్పుడు పూర్తిగా యాప్–ఆధారిత మోడల్‌కు మారినట్లు ప్రకటించింది. సాంప్రదాయ డయాగ్నోస్టిక్ సేవల పరిమితిని దాటి, కృత్రిమ మేధస్సు (ఏఐ), జీనోమిక్స్, ప్రెసిషన్ హెల్త్‌ను సమన్వయం చేస్తూ పనిచేసే ఆధునిక ప్లాట్‌ఫార్మ్‌గా మిస్టర్ యోదా తనను తాను పునఃస్థాపించుకుంటోంది. దేశంలో పెరుగుతున్న వ్యక్తిగతీకరించిన, నివారణాత్మక ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు జీనోమిక్స్ మరియు ఏఐ ఆధారిత సేవలను వేగంగా విస్తరిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ల్యాబ్ డేటా, క్లినికల్ ఇన్‌సైట్స్, వినియోగదారుల అనుభవాల మధ్య సమగ్ర అనుసంధానం సాధించేందుకు టెక్నాలజీ ప్లాట్‌ఫార్మ్ నుంచి డయాగ్నోస్టిక్ మౌలిక సదుపాయాల వరకు అన్నింటినీ సంస్థలోనే అభివృద్ధి చేసినట్లు తెలిపింది. మిస్టర్ యోదా అందిస్తున్న అధునాతన ఉత్పత్తుల్లో కీలకమైనది ఎఫ్‌ఆర్‌ఏటీ (ఫోలేట్ రిసెప్టర్ ఆటో యాంటీబాడీ టెస్ట్). ఇది న్యూరోలాజికల్, డెవలప్మెంటల్, మాతృ%–%భ్రూణ ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఫోలేట్ రిసెప్టర్ ఆటో యాంటీబాడీలను గుర్తించే ప్రత్యేక పరీక్షగా ఉపయోగపడుతోంది. అలాగే ఆటిజం జెనెటిక్స్ ప్యానెల్ ద్వారా ప్రారంభ దశలోనే ప్రమాద నిర్ధారణకు, వైద్య నిర్ణయాలకు సహకారం అందిస్తోంది. ఈ సందర్భంగా మిస్టర్ యోదా వ్యవస్థాపకులు మరియు సీఈఓ సుధాకర్ కంచర్ల మాట్లాడుతూ, "మేము సాంప్రదాయ డయాగ్నోస్టిక్స్‌ను భర్తీ చేయడం కాదు, వాటిని మరింత బలోపేతం చేస్తున్నాం. రొటీన్ టెస్టింగ్, రేడియాలజీ, అడ్వాన్స్డ్ జీనోమిక్ సైన్స్‌ను ఒకే వేదికపై సమీకరించడం ద్వారా ముందస్తు అంచనాలు, నివారణ, మెరుగైన ఫలితాలు అందించే ఆరోగ్య వ్యవస్థను నిర్మిస్తున్నాం" అని తెలిపారు. జీనోమిక్ డేటా, జీవనశైలి సమాచారం, వైద్య చరిత్రను ఏఐ విశ్లేషణలతో అనుసంధానించి వ్యక్తిగత ఆరోగ్య సూచనలు అందిస్తున్నట్లు చెప్పారు. సహ–వ్యవస్థాపకురాలు అదితి ఓబ్రీ మాట్లాడుతూ, "చాలా మంది వినియోగదారులు ల్యాబ్ రిపోర్టులు, ప్రిస్క్రిప్షన్లను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు. ఏఐ, జీనోమిక్స్, మా మెడ్‌మ్యాచ్ (ఫార్మాకోజెనోమిక్స్) సాయంతో ప్రిస్క్రిప్షన్లను సరళంగా అర్థమయ్యేలా చేసి, ఔషధ నిర్ణయాలను సులభతరం చేస్తున్నాం" అని అన్నారు. అదనంగా ఫీటల్ మెడిసిన్ రంగంలో ప్రెనేటల్ జీనోమిక్స్, మాతృ స్క్రీనింగ్, ప్రమాద అంచనా సేవలతో ఆరోగ్యకరమైన గర్భధారణలకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. మిస్టర్ యోదా యాప్ ద్వారా వినియోగదారులు పరీక్షలు బుక్ చేసుకోవడం, డిజిటల్ రిపోర్టులు చూడడం, ఇరవై నాలుగు గంటల హోమ్ సాంపిల్ కలెక్షన్‌ను షెడ్యూల్ చేసుకునే సౌకర్యం పొందుతున్నారు. భద్రతాయుతమైన ఎన్‌క్రిప్టెడ్ క్లౌడ్ వ్యవస్థపై నిర్మించిన ఈ యాప్‌లో ల్యాబ్ రిపోర్టులు, జీనోమిక్ డేటా, ప్రిస్క్రిప్షన్లు, కుటుంబ ఆరోగ్య రికార్డులు భద్రపరచబడుతూ దీర్ఘకాలిక ఆరోగ్య పర్యవేక్షణకు దోహదపడుతున్నాయి.

# శీతాకాలం .... హోమియోపతి ఇస్తుంది పరిష్కారం

డా.దుర్గాప్రసాద్ రావు గన్నంరాజు ,నిత్య హోమియోపతి హైదరాబాద్.



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :శీతాకాలం చలి తీవ్రంగా ఉండి, ఉష్ణోగ్రతలు బాగా పడిపోవడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలతో పాటు గతంలో ఉన్న జబ్బుల తీవ్రత కూడా పెరిగే ప్రమాదం ఉంది. మంచి పరిశుభ్రతను పాటిస్తూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల సాధారణ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొవడమే కాకుండా ఇతర ప్రమాదకరమైన జబ్బులు ప్రభావం చూపకుండా కూడా నివారించ వచ్చు.చికిత్స విషయంలో ప్రతి సమస్యకు యాంటీబయాటిక్స్ , పెయిన్ కిల్లర్స్ వాడవలసిన అవసరంలేకుండా హోమియోపతి వైద్యంలో శ్వాసకోశ సమస్యలకు, చర్మ రుగ్మతులకు , అలర్జీలకు సత్వర ఉపశమనం కొరకు లేదా శాశ్వత పరిష్కారానికి ఔషధాలు ఉన్నాయి. హోమియోపతిని మొదటి ప్రాధాన్యత వైద్యం క్రింద పరిగణించవచ్చు.

శీతాకాలపు సాధారణ వ్యాధులు ప్రధానంగా జలుబు , ఫ్లూ, సైనస్, బ్రాంకైటిస్ , నిమోనియా మరియు కోవిడ్ –19 వంటి శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్లు కానీ , స్ట్రెప్ థ్రోట్ , నోరోవైరస్ , ఆస్తమా , అలర్జీ, చర్మం దురద , మంట, పాదాలు చీలికలు మరియు సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ (ఎస్ ఏ డి) ము.వి.లి. తరచు అనారోగ్యానికి గురిచేసే పరిస్థితులు. ఇవేకాకుండా కీళ్ల నొప్పులు, గుండె వ్యాధులు లాంటివి తీవ్రత పెరగటం కాని లేదా వీటి ప్రభావం వల్ల ఇతర లక్షణాలు ఇబ్బంది పెట్టటం కానీ జరుగుతుంటుంది. క్రానిక్ ఎక్జిమా, సోరియాసిస్‌లి లాంటి దీర్ఘకాలిక చర్మవ్యాధులు చలికాలంలో తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. గుండె సమస్యలు – చలి ఉష్ణోగ్రతల వత్యాసం వల్ల రక్త నాళాలను కుదించుకు పోయి రక్తపోటును పెంచుతాయి మరియు అనుమానాస్పద వ్యక్తులకు గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ముఖ్యంగా వృద్ధులు మరియు హృద్రోగులు రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలి.

నియంత్రణ– నిర్వహణ

మంచి పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి చలికాలంలో అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్త పడవచ్చు. మానసిక ఆరోగ్యం కూడా శ్రద్ధ తీసుకోవాలి. విటమిన్లు , పీచుపదార్థాలు , తృణధాన్యాలు , చిరు ధాన్యాలు, పప్పులు,గింజలు అధికంగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం మరియు తగినంత విశ్రాంతి తీసుకోవటంవల్ల సత్ఫలితాలు ఉంటాయి. దాహం అనిపించకపోయినా, శ్లేష్మ పొరలను ఆరోగ్యంగా ఉంచడానికి పుష్కలంగా మంచి నీళ్లు త్రాగండి.

వెచ్చగా దుస్తులు ధరించండి. మాయిశ్చరైజర్స్, హ్యూమిడిఫైయర్స్ వాడటం వల్ల చర్మం పొడిబారకుండా రక్షణ ఉంటుంది. ఏవైనా లక్షణాలు తీవ్రంగా, నిరంతరంగా ఉంటే వైద్యసహాయం తీసుకోవడం మంచిది.

హోమియో చికిత్స

చలికాలంలో ఇబ్బందిపెట్టే

జలుబు ,ఫ్లూ లక్షణాలు మరియు ఇతర అనారోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందడానికి హోమియోపతిలో కొన్ని సాధారణ మందులు

లి అకోనైట్ : చల్లని గాలికి తగిలి హఠాత్తుగా జలుబు, జ్వరం వచ్చినప్పుడు ఈ మందు సూచించబడుతుంది.

ఆర్సెనికం ఆల్బమ్ : ముక్కు నుండి నీరు కారడం, ముఖ్యంగా రాత్రిపూట ఆందోళనగా ఉండి, వెచ్చని పానీయాలు తాగాలనిపించినప్పుడు ఇది ఉపశమనం కలిగిస్తుంది.

బెల్లడోనా: తీవ్రమైన జ్వరం, ముఖం ఎర్రబడటం, గొంతు నొప్పి మరియు తలనొప్పి ఉన్నప్పుడు ఉపయోగపడుతుంది. బ్రయోనియా ఆల్బ : పొడి దగ్గు, కదలిక వల్ల నొప్పి ఎక్కువవడం, మరియు విపరీతమైన దాహం ఉన్నప్పుడు ఇది సహాయపడుతుంది. జెల్సీమియం: ఫ్లూ లక్షణాలు, బలహీనత, ఒంటి నొప్పులు మరియు వణుకు ఉన్నప్పుడు ఈ మందు సూచించబడుతుంది. పల్సటిల్లా: పసుపు లేదా ఆకుపచ్చ రంగు కఫం, రాత్రిపూట దగ్గు ఎక్కువవడం, మరియు తాజా గాలి కావాలనిపించినప్పుడు ఇది ఉపయోగపడుతుంది. ముఖ్య గమనిక : ఇక్కడ సూచించిన హోమియో ఔషధాలు కేవలం అవగాహనకోసం మాత్రమే. హోమియోపతి మందులు వ్యక్తి యొక్క లక్షణాలను బట్టి మారుతూ ఉంటాయి. స్వయంగా మందులు వాడటం కంటే అర్హత కలిగిన హోమియోపతి వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# అమీర్‌పేట్ మెట్రోలో ఇంధన సంరక్షణ దినోత్సవం

## విద్యుత్ పొదుపే అదనపు ఉత్పత్తి : చక్రపాణి




సోమాజిగూడ/మేజర్ న్యూస్:జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో భారత్ స్మార్ట్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో, ఎల్ %డ% టీ మెట్రో రైల్ హైదరాబాద్ సహకారంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మెట్రో ప్రయాణికులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఎస్‌పీడీసీఎల్ కమర్షియల్ డైరెక్టర్ చక్రపాణి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా అలాగే తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం వేగంగా పెరుగుతోందని, అదే సమయంలో అనవసర వినియోగం కూడా అధికమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి యూనిట్ విద్యుత్‌ను ఆదా చేయడం అంటే అదే స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసినట్టేనని ఆయన స్పష్టం చేశారు. విద్యుత్ వారోత్సవాల్లో భాగంగా ప్రజలంతా అవసరమైన మేరకు మాత్రమే విద్యుత్ వినియోగించాలని, ఎనర్జీ సేవింగ్ పరికరాలను తప్పనిసరిగా ఉపయోగించాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాల కోసం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ అత్యవసరమని పేర్కొన్న చక్రపాణి, సోలార్ మరియు విండ్ పవర్ వంటి పునరుత్పాదక విద్యుత్ వనరులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా భారత్ స్మార్ట్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ ఆదాపై ప్రజలతో ప్రతిజ్ఞలు చేయించారు. అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో వారం రోజుల పాటు స్పిన్ అండ్ వీల్, క్విజ్ పోటీలు వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. మెట్రో ప్రయాణికులకు ప్రత్యక్షంగా విద్యుత్ పొదుపు చర్యలను వివరిస్తూ, పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, కాలేజీలు, పలు విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొని ఇంధన సంరక్షణపై తమ మద్దతును తెలియజేశారు.

# మల్కాజిగిరి నియోజకవర్గంలో 16 డివిజన్‌లు ఏర్పాటు హర్షణీయం

### మైనంపల్లి నాయకత్వంలో మల్కాజిగిరిలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ : పిట్టల శ్రీనివాస్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియో జకవర్గంలో అదనంగా 7 కొత్త డివిజన్ లు ఏర్పాటు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పిట్టల శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భం గా పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూమల్కాజిగిరి నియోజకవర్గంలోని అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్ లో మొత్తం 9 డివిజన్ లకుగాను అదనంగా మరో 7 నూతనంగా డివిజన్ లు ఏర్పాటు చేయడంతో మొత్తం 16 డివిజన్ లు ఏర్పాటు కావడం పట్ల మల్కాజిగిరిలో హర్షాతిరేకాలు వ్యక్తం అవు తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో చేపట్టిన జీహెచ్‌ఎంసీ కార్పొరే షన్ డివిజన్ ల పునర్విభజనతో అన్ని రాజ కీయ పార్టీలలో అన్ని కులాల వారికి కార్పొరే టర్ అయ్యే అవకాశం లభించిందన్నారు. 16 డివిజన్ లుగా విభజించి, కాంగ్రెస్ పార్టీలో అందరికి అవకాశం కల్పించే విధంగా కృషి చేసిన మైనంపల్లి హన్మంతరావుకు ఈ సంద ర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న



అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మల్కాజిగిరి ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని కొని యాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింతగా ప్రజల వద్దకు చేర్చి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నాయకత్వంలో వచ్చే గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే మల్కాజిగిరిలోని 16 డివిజన్ లలో విజయ ఢంకా మ్రోగించి క్లీన్ స్వీప్ చేస్తారని పిట్టల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు.

## నేటితో ముగియనున్న క్రిస్మస్ విందు వేడుకల దరఖాస్తుల స్వీకరణ గడువు-చైర్మన్ దీపక్ జాన్.....

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఈ ఏడాది మొట్ట మొదటిసారిగా 7,000ల చర్చిల రంగులు అద్దేందుకు,విద్యుత్ దీపాలంకరణకోసం ప్రత్యేకంగా ప్రతి చర్చికి రూ.30వేల చొప్పున క్రిస్మస్-2025 వేడుకలకోసం రూ.21కోట్ల నిధులను మంజూరుచేసి రాష్ట్ర మంతటా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు. ఈసారికూడ క్రిస్మస్ విందుకోసం రూ.4కోట్లను మంజూరు చేయడం జరిగిందని,ఈ విందుకు జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాల్లో అయితే ప్రతి లొకేషన్‌కు ఒక లక్ష రూపాయల చొప్పున,మొత్తం 190 లొకేషన్లకు,,జిహెచ్‌ఎంసి పరిధిలో మొత్తం 210 లొకేషన్లకు లక్ష రూపాయల చొప్పున నిధులను అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గాల వారిగా ఏన్ని చర్చిలకు నిధులను మంజూరు చేస్తారో,వాటి విధి విధానాలను సంబంధిత అధికారులు త్వరలో ప్రకటిస్తారని,జిల్లాల్లో అయితే జిల్లా కలెక్టర్/జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారివద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలో అయితే సంబంధిత మున్సిపల్ డి.ఎం.సి.వద్ద దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 15వ తేది చివరి గడువు అని ఆయన తెలిపారు. చర్చి అంటే,సంబంధిత చర్చి రిజిస్టర్ అయి ఉండాలని, ఆ చర్చికి తగిన కమిటీకూడా ఉండి, బ్యాంకు అక్కౌంట్‌కూడా ఉండాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే ఫోన్ 040-29801130,040-23390167 నెంబర్‌ను సంప్రదించాలని చైర్మన్ దీపక్ జాన్ ఓ ప్రకటనలో కోరారు.

## ఏమిరెడ్డి శారదమ్మకు మద్దతుగా భారీగా తరలివచ్చిన ప్రజలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి బిఆర్‌ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ ఏమిరెడ్డి శారదమ్మజైపాల్‌రెడ్డికి మద్ధతుగా ఆదివారం నిర్వహించిన ర్యాలీలో గ్రామస్థులు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. ఈసందర్భంగా బిఆర్‌ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, బిఆర్‌ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు గజ్జె వెంకటేష్‌గౌడ్, ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థినీ ఏమిరెడ్డి శారదమ్మ , వార్డుసభ్యులుగా బరిలో ఉన్న బిఆర్‌ఎస్ మద్ధతు అభ్యర్థులకు అనుకూలంగా నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఈనెల 17న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఎన్నికల పోలింగ్‌లో కత్తెర గుర్తుపై ఓటువేసి శారదమ్మను సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలకు విన్నపించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు మెండె సరితకొండల్, పడాల యాదమ్మరాములు, సూగురు మహేష్, పడాల తానయ్య, బైకని యాదమ్మరవి, మెండె మహేష్, బైకని మల్లేష్, మంగళపల్లి అంజయ్య, పడాల బాలకిష్టమ్మచరమంద, ఎల్సని రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, బిఆర్‌ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు గజ్జె వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు పడాల తానయ్య, తిరుగుడు కొండల్, గడిగ సత్యంగౌడ్, యం.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో!....పాపం.... కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్-కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి.లు

## ఇద్దరుసైతం అవినీతి,అవకతవకలకు పాల్పడిన ఘటనలో విధులనుంచి తొలగింపు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కుల్సుంపురా పోలీస్ స్టేషన్,కుల్సుంపురా డివిజన్‌ను ఏలిన ఇన్‌స్పెక్టర్,ఏ.సి.పి.లు ఒకేమారు విధులనుంచి తొలగించబడ్డారు. మొదట ఇన్‌స్పెక్టర్ కె. సునీల్‌ను విధులనుంచి సస్పెండ్ చేయగా, మరో మూడు రోజులకు కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మునవర్‌లను నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ విధులనుంచి తొలగించి,నగర పోలీస్ కమీషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు. నిజానికి నగర పోలీస్ కమీషనర్‌గా వి.సి. సజ్జనర్ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి కిందిస్థాయి అధికారులను బహిరంగంగా విధి నిర్వహణలో, అవినీతి, అక్రమాలు,అక్రమ వసూళ్లు,సి.సి.కెమెరాల నిధుల దుర్వినియోగంవంటి తదితర వాటికి పాల్పడితే వారిమీద కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూనే ఉన్నారు. కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ సస్పెండ్ అయిన విషయంలో ఆయనమీద పలు ఆరోపణలు,అవినీతి,అక్రమాలు,సి.సి.కెమెరాల డబ్బుల వసూల్లో గోల్‌మాల్,ఓ నిందితుడిని తప్పించి,మరో వ్యక్తిని అతని స్థానంలో చేర్చి,అక్రమంగా ముడుపులు అందుకున్నట్లు, మామూళ్ల పంపకాల్లోకూడా అటు ఇన్‌స్పెక్టర్‌కు,ఇటు కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి.లమధ్యకూడ లోపాయిగా గొడవలు చోటుచేసుకున్నట్లు కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో పుకార్లు పుట్టాయి. అయినప్పటికి గత కొన్ని నెలలుగా అటు కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్‌గా వ్యవహారించిన కె. సునీల్‌కు, కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి.గా వ్యవహారించిన మహ్మద్ మునవర్‌లమధ్య కోల్డ్ వార్ నడుస్తున్న సంగతి అటు స్థానిక పోలీసు కిందిస్థాయి అధికార,సిబ్బంది,ఇటు స్థానిక బడా నేతలకు, తదితరులకు తెలిసిందే. ఏ.సి.పి. తనకు నచ్చిన వారికి అనుకూలంగా ఉండడం, ఇటీవల చోటుచేసుకున్న భూ తగాదాల కేసులోకూడా ఒక గ్రూప్‌కు అనుకూలంగా వ్యవహారించి,వారినుంచి ముడుపులు అందుకున్నట్లుకూడా ఆరోపణలు వినిపించాయి. కేసుల తారుమారు,పోలీస్ స్టేషన్ల వారిగా వసూళ్ళకోసం ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసుకోవడం, ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం అందించినట్లు విచారణ నివేదికలో తేలినట్లు తెలిసింది. అంతేగాక ఇన్‌స్పెక్టర్ సునీల్ సస్పెండ్ కావడంలో కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి.హస్తం ఉందంటూకూడ ప్రచారం జరుగుతుంది. అయితే ఈ వ్యవహారం చిలికి,చిలికి గాలివానగామారి ఒక్కసారిగా ఇద్దరిమీద వేటుపడింది. ఇన్‌స్పెక్టర్,ఏ.సి.పి.ల వ్యవహారంతో ఒక్కసారిగా కుల్సుంపురా పోలీస్ స్టేషన్ అవినీతికి,అక్రమ వసూళ్లకు నిలయంగా తయారయిందనే విషయం బట్టబయలు అయ్యాయి. అదేవిధంగా ఇటీవలే టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన అభిలాష్‌మీదకూడ ,తోటి సిబ్బంది ఫిర్యాదుపట్ల నిర్లక్ష్యం,అశ్రద్ధ కనబర్చినందుకు,ఇతర అవినీతి ఆరోపణలు రావడంతో ఒక్కసారిగా నగర పోలీస్ కమీషనర్ ఆయననుసైతం సస్పెండ్ చేసిన విషయం స్థానికులకు తెలిసిందే. కుల్సుంపురా డివిజన్‌లో శాంతిభద్రతల పరిస్థితి ఏవిధంగా ఉందో అటు స్పెషల్ బ్రాంచ్,ఇటు ఇంటెలిజెన్స్ వర్గాలకు,స్థానిక ప్రజలకు తెలిసిందే. వాస్తవానికి కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ప్రారంభంనుంచి సమస్యాత్మక పోలీస్ స్టేషన్‌గా పేరుగాంచింది. దీనికితోడు టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌కూడా అదే కోవకు చెందుతుంది. ఆలాంటి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏప్పుడు ఏలాంటి ఉపద్రవంవచ్చి పడుతుందో తెలియని పరిస్థితి నెలకుంది. అందుకు గతంలో జరిగిన కమ్యూనల్ ఘటనలే తగిన సాక్ష్యం. గత కొంత కాలంగా ఇక్కడి పోలీస్ స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్లుగా వచ్చిన వారు ఏదో ఒక కేసులో ఇరుక్కునిపోయి,విధులనుంచి తొలగించబడిన సంఘటనలు ఉన్నాయి. గత రెండున్నర దశాబ్దాలక్రితం అప్పటి ఇన్‌స్పెక్టర్ జి. సోమేశ్వర్‌రావు హాయంలో జియాగూడలో రౌడీయిజానికి అడ్డుకట్ట వేయడమేగాక,ప్రతి రోజు రాత్రిపూట బస్తీల్లో గస్తీగా పోలీస్ వాహనాల్లో సంచరిస్తూ,శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతో కృషి చేసిన విషయం నేటికి స్థానికులు బాహాటంగా చర్చించుకుంటారు. అదేవిధంగా ప్రస్తుతం సి.సి.ఎస్.లో ఏ.సి.పి.గా విధులు నిర్వహిస్తున్న కె.ఎం. కిరణ్‌కుమార్‌కూడా ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన సమయంలోకూడా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిమీద ఉక్కుపాదం మోపుతున్న విషయంకూడా స్థానికులకు తెలిసిందే. ఏది ఏమైనా కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏప్పుడు ఏలాంటి సంఘటన జరుగుతుందో తెలియనివిధంగా ఉండేది. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో కిందిస్థాయి పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారించిన,విధులపట్ల అశ్రద్ధ కనబర్చిన వారిపట్ల కఠినంగా వ్యవహారిస్తున్నారు. అవినీతి,లంచగొండితనం,సెటిల్‌మెంట్లు,ఫిర్యాదుదారులప ట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వ్యవహారించిన,అసలైన నిందితులను తప్పించి,ఇతరులను నిందితుడి స్థానంలో చేర్చడం, చిన్నపాటి కేసుల్లోకూడ తారుమారు చేయడం, సి.సి.కెమెరాల నిధులను దుర్వినియోగం చేయడం, బాధితులకు న్యాయం చేయడంలో ఏమాత్రం అశ్రద్ధ వహించిన వారిమీద కఠినంగా వ్యవహారిస్తున్నట్లు ప్రకటించారు. రాత్రిపూట బస్తీల్లో గస్తీగా పెట్రోలింగ్‌ను నిర్వహించవల్సిన అవసరం ఎంతో ఉంది. ఇటీవల పాతబస్తీలో రౌడీషీటర్లు రెచ్చిపోవడంతో, అక్కడి స్థానిక ఇన్‌స్పెక్టర్లు రాత్రిపూటసైతం స్వయంగా బైక్‌మీద వెళ్ళి బస్తీల్లో సంచరిస్తూ,శాంతిభద్రతల పరిరక్షణకోసం తమవంతు పాటుపడుతున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత హోటళ్లు,దుకాణాలను తెరిచిఉంచినవారిమీద ,చబుత్రలమీద కబుర్లు చెప్పేవారికికూడ తగిన గుణపాఠం నేర్పుతున్నారు. ఇప్పటికి రాత్రిపూట పోకిరీగాళ్లు పాత నగరంతోపాటు కుల్సుంపురా డివిజన్ పరిధిలోని కొన్ని మురికివాడల్లోసైతం గుట్టుగా గంజాయిని సేవిస్తున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిమీద నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఉక్కుపాదం మోపుతున్నారు. అంతేందుకు గత మూడు రోజులక్రితం అమీర్‌పేట్‌లో ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించి,వారిని ఇకనుంచి బలవంతపు వసూళ్లు,వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడమేగాక, జైలుకు పంపుతానంటూ సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకున్న విషయం నగరవాసులందరికి తెలిసిందే. స్థానిక పోలీసులు నిరంతరం ప్రజలమధ్యే ఉంటూ,శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడి, స్థానికులనుంచి ప్రశంసలు అందుకోవాలని,ఏవరైతే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నరో, వారిమీద కఠినంగా వ్యవహారించాలన్నదే నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తాపత్రయం,తపన. నగర పోలీస్ కమీషనర్ ఆశయ సాధనకు అటు స్థానిక పోలీసు అధికార,సిబ్బంది, ఇటు స్థానిక ప్రజలు,వివిధ పార్టీల నేతలు,సంఘ సేవ కులు,యువత,మైత్రి,పీస్ కమిటీలు తమవంతు సహకారం అందించవల్సిన బాధ్యత అందరిమీద ఉంది.